


## భద్రగిరీషుడికి భక్తుల నీరాజనం

-నిజరూపాలంకరణలో దర్శనమిచ్చిన రామయ్య
-అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు
-నేడు బలరామవతారంలో స్వామి వారి దర్శనం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 07, జనవరి 2025 16 పేజీలు

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల.. పంజా

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కుత్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టి వాహనంలో తిరుగు ప్రమాణం అయిన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు శక్తివంతమైన ఐఈడి బాంబ్‌ను పేల్చడంతో వాహనంలో ఉన్న ఎనిమిది మంది డిఆర్జీ జవాన్లతో పాటు వాహన డ్రైవర్ మృతిచెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన సమయంలో వాహనంలో పదిహేను మంది ప్రమాణిస్తున్నట్లు తెలిసింది.

2వ పేజీలో...

చర్ల : జనవరి 06, ప్రభాతవార్త:





ఐఈడితో వాహనాన్ని పేల్చిన మావోయిస్టులు
తొమ్మిది మంది మృతి
ఆరుగురు జవాన్లకు గాయాలు
ఒకరి పరిస్థితి విషమం

## 24గంటలే గడువు



-ముక్కోటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
-తాత్కాలిక విడిది గృహాల్లో సకల సౌకర్యాలు కల్పించాలి
-9,10 తేదీలలో మద్యం,మాంసం దుకాణాలు పూర్తిగా బంద్
-అధికారులు కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వకుండా భక్తులకే దర్శనభాగ్యం కల్పించాలి
-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పరుచుకొని జరుగుతున్న ఏర్పాట్లు ఏడో తేదీ నాటికి పూర్తి కావాలని భక్తులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు అన్ని జాగ్రత్తలు

2వ పేజీలో...



## స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న.. పార్టీలు




ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రధాన పార్టీలు తమ క్యాడర్ను సిద్ధం చేస్తున్నాయి... ఆయా పార్టీలు ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి సన్నద్ధం చేస్తున్నాయి.. ఈసారి స్థానిక ఎన్నికల్లో 6 గ్యారెంటీలు ఇటు అధికార పార్టీకి , అటు విపక్ష పార్టీలకు ప్రచారంలో కేంద్ర బిందువుగా మారనున్నాయి... రైతుబంధు విషయంలో కాంగ్రెస్ రైతుకు ద్రోహం చేసిందంటున్న

2వ పేజీలో...

అమలు కానీ గ్యారెంటీలే విపక్షాలకు అస్త్రాలు
అమలవుతున్న గ్యారంటీ లే అధికార పక్షానికి ప్రచార ఆస్త్రాలు
పెద్ద రైతుకు రైతుబంధు కట్ చేస్తే నష్టం జరుగుతుందా..!
గత పాలనలో అప్పుల పాలైన సర్పంచులు ఎటువైపు నిలుస్తారో..!
బీసీల వాటా ఈసారి పెరుగుతుందా..!



## పారదర్శకంగా ఓటరు జాబితా




ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి
జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి
బీసి గురుకులాలలో కామన్ డైట్ అమలు పక్కాగా పర్యవేక్షించాలి
3 జిల్లాల ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్

## స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు

(మొదటి పేజీ తరువాయి..)

బి ఆర్ ఎస్ విమర్శ ఓటర్ల పై ప్రభావం చూపుతోందా...! గత ప్రభుత్వం కంటే రెండు వేలు అదనంగా ఇస్తున్నాం ,..బోనస్ , వ్యవసాయ సబ్సిడీలు ఇస్తున్నాం,.. ఉద్యోగాలు ఇచ్చాం ..కౌలు రైతు ,..కూలీలకు సాయం అందిస్తున్నాం... అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం ప్రభావం చూపుతోందా..! పెద్ద రైతులు భూస్వాములకు పంట సాయం కట్ చేస్తే కాంగ్రెస్కు నష్టం ఉంటుందా ...! ఈసారి బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయిస్తే ఏ పార్టీకి లాభం ,..ఎవరికి నష్టం...కాంగ్రెస్ పాలనపై ఘాటు విమర్శలు చేస్తున్న బి ఆర్ ఎస్ హయాంలో అప్పుల పాలైన సర్పంచులు ఈసారి ఎన్నికల్లో ఎటువైపు నిలుస్తారు... అనే అంశాలపై రాజకీయ పరిశీలకుల్లో ప్రధాన చర్చ జరుగుతోంది.... స్థానిక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఇప్పటికే కార్యాచరణ మొదలుపెట్టడంతో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ స్థానిక సమరానికి తమ పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగనప్పటికీ అంతర్గతంగా పార్టీలు హోరా హోరీ తలపడే విషయం తెలిసిందే . ఎన్నికలు కు సిద్ధమవుతున్న సందర్భంగా నే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ఈనెల 26 నుంచి అమలు చేసేందుకు ప్రకటనలు గుప్పిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే అమలవుతున్న గ్యారెంటీలతోపాటు ఈనెల 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు బంధు, కౌలు రైతులకు పంట సాయం, వ్యవసాయ కూలీలకు కూడా 12000 సాయం అందించే పథకాలను ప్రకటించారు. అదే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిలోని క్యాడర్ను , నాయకులను స్థానిక ఎన్నికలకు సిద్ధం చేస్తూ, ఆత్మీయ సమ్మేళనాలు ,సమీక్ష సమావేశాలు నిర్వహిస్తోంది. అదేవిధంగా ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ పార్టీ కూడా తమ కేడర్ను సర్వసన్నద్ధం చేస్తుంది. ఇప్పటికే నియోజకవర్గాల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలోనూ పలు సమావేశాలు సమీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. సిపిఐ, సిపిఎం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ,సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ ,వామపక్ష పార్టీలు కూడా స్థానిక ఎన్నికలకు తమ క్యాడర్ను సిద్ధం చేస్తున్నాయి . తెలుగుదేశం పార్టీ , ఇటీవల ప్రజాశాంతి పార్టీ అధినాయకుడు కేఏ పాల్ కూడా జిల్లాల వారీగా పర్యటిస్తూ, స్థానిక ఎన్నికలకు తమ కేడర్ను సిద్ధం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన గులాబీ పార్టీ వచ్చే స్థానిక ఎన్నికల్లో అధిక పంచాయతీలు ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో విజయం సాధించి తిరిగి పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు పావులు కదుపుతోంది. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ నుంచి, ఎంపీపీ ,జడ్పీ చైర్మన్ ,మున్సిపల్ చైర్మన్ లు, కార్పొరేషన్ మేయర్లు, ఇలా స్థానిక సంస్థలన్నింటిలోనూ మూడు రంగుల జెండా ఎగరేసేందుకు అవసరమైన వ్యూహరచన చేస్తోంది.. ... ఎన్నికల ప్రచారంలో కేంద్ర బిందువుగా 6 గ్యారంటీలు.... ఈసారి జరగబోయే స్థానిక ఎన్నికల్లో ప్రచార అస్త్రాలుగా స్థానిక సమస్యలతో పాటు కాంగ్రెస్ ప్రకటించి అమలు చేస్తున్న 6 గ్యారంటీలు కేంద్ర బిందువుగా మారనున్నాయి. ఇటు అధికార పక్షానికి ,అటు ప్రతిపక్షాలకు కూడా స్థానిక ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రాలుగా ఈ ఆరు గ్యారంటీలు అంశం నిలవబోతుందని పరిశీలకులు అంటున్నారు.. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే అదనంగా పంట సాయం కింద 2000 పెంచి 12000 ఇస్తున్నామని దాంతోపాటు సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటోంది. గత పాలనలో కేసీఆర్ కేవలం 10000 రైతుబంధు ఇచ్చి వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలకు ఇతర అన్నింటి పైన ఉన్న సబ్సిడీలు ఎత్తివేసారని , తమ ప్రభుత్వం తిరిగి మళ్ళీ సబ్సిడీలు కొనసాగిస్తుందని వారు పేర్కొంటున్నారు. అనేక రకాలుగా లబ్ధి పొందిన రైతులకు వాస్తవాలు తెలుసునని బిఆర్ఎస్ రెచ్చగొట్టినంత మాత్రాన ఆ పార్టీకి మేలు జరగదని వారు అంటున్నారు. ఇక పెద్ద రైతులకు పంట పండని భూములకు రైతుబంధు ఇవ్వాలా , వద్దా, అనే విషయంపై రైతులందరి అభిప్రాయాలు తీసుకునే, నిర్ణయం చేశామని వారు పేర్కొంటున్నారు. .... పెద్ద రైతుకు పంటసాయం ఇవ్వకుంటే కాంగ్రెస్కు నష్టమా...! 50 నుంచి 100 ఎకరాల వరకు ఆపై ఉన్నటువంటి భూస్వాములు పెద్ద రైతులకు పంటసాయం ఇవ్వకుంటే ఎన్నికల్లో కాంగ్రెస్కు నష్టం జరుగుతుందా లేక ఆ ప్రభావం ఏమి ఉండదా అనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. అయితే పంట సాయంపై ఆధారపడి వ్యవసాయం చేసే స్థితిలో లేని పెద్ద రైతులకు ప్రభుత్వ సొమ్ము ఉచితంగా ఇవ్వడం పై మెజారిటీ వర్గం వ్యతిరేకంగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి దీనివల్ల వచ్చే నష్టమేమీ లేదనే అభిప్రాయాలు పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. .. .. అమలు కాని హామీలే విపక్షాలకు అస్త్రాలు...

ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో అమలు చేస్తున్నవి కాకుండా ఇంకా అమలు కాని గ్యారెంటీ లనే వచ్చే ఎన్నికల్లో విపక్షాలు ప్రధాన ప్రచా రాస్త్రాలుగా ఉపయోగించేందుకు వ్యూహరచన చేస్తు న్నాయి. ఖమ్మం జిల్లాలో 586 గ్రామపంచాయతీలు కు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ ఇస్తుందా, లేక ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికలకు ముందుగా నోటిఫికేషన్ ఇస్తుందా అనే విషయంపై కూడా చర్చ జరుగుతోంది. ... గత ఎన్నికల్లో అప్పుల పాలైన సర్పంచులు ఎటువైపు నిలుస్తారు...

ఇదిలా ఉంటే గత బి ఆర్ ఎస్ పాలనలో సర్పంచులు గా ఉండి పెద్ద ఎత్తున తమ గ్రామంలో అభివృద్ధి పనులు చేయించి ప్రభుత్వం నుంచి బిల్లులు రాక అప్పుల పాలై కొందరు పొలాలు కూడా అమ్ముకున్న సర్పంచులు ఉన్నారు. వారు గత ప్రభుత్వ తీరుపై ఒకరకంగా వ్యతిరేకంగా ఉన్నారు మరి ఆయా సర్పంచ్లు ఈసారి జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏ పార్టీ వైపు ఉంటారో వేచి చూడాలి. మొత్తం మీద అన్ని పార్టీలు స్థానిక ఎన్నికలపై దృష్టి సారించడంతో అప్పుడే గ్రామాల్లో ఎన్నికల వాతావరణం కనిపిస్తుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల పంజా

(మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టులు అమర్చిన ఐఈడీతో బలగాలు ప్రయాణిస్తున్న వాహనం నుజ్జునుజ్జు అయ్యింది ఆప్రాంతంలో భారీ గొయ్యి పడింది.గాయపడిన బలగాలను హుటాహుటిని బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ మావోయిస్టు దాడిలో తొమ్మిది మంది మృతిచెందారని ఘటనా ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందని ఆయన అన్నారు.ఘటనకు గల కారణాలపై అన్వేషిస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.కాగా ఏడాది కాలంగా ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులపై అక్కడి బిజెపి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది.ఈ క్రమంలో అనేక ఎన్ కౌంటర్లు జరిగాయి.ఇప్పటికి వరకు జరిగిన ఎదురుకాల్పుల్లో 200 మంది వరకు మావోయిస్టులు చనిపోగా మారో 180 మందిని అదుపులోకి తీసుకున్నారు.బస్తర్ అటవి ప్రాంతంలో మావోలపై భద్రతా బలగాలు క్రమ క్రమంగా పట్టు సాధిస్తున్నాయి.పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు.మరోవైపు మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో యుద్ధప్రాతిపధికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టి మావోయిస్టుల అణిచివేతకు నిత్యం కూంబింగ్ ను ముమ్మరం చేసారు.ఇటీవల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన కొండపల్లి జీడిపల్లి కవురగుట్ట గ్రామాలలో నూతన క్యాంపుల నిర్మాణం చేపట్టి అడవిని జల్లెడ పడుతున్నరు.అబూజ్ మఢ్ అటవి ప్రాంతంలో ఆదివారం జరిగిన ఎదుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా మరో జవాన్ చనిపోయాడు.ఈ ఘటన జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే కుత్రు అటవి ప్రాంతంలో మందుపాతర పేల్చి సంచలనం కలిగించారు.ఏడాది కాలంలో మావోయిస్టులు అనేక దఫాలు భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపిన పెద్దగా నష్టపోయిన సందర్భాలు లేవు బేస్ క్యాంపులపై రాకెట్ లాంఛర్లలో దాడులు చేసిన వాటిని భద్రతా బలగాలు చాకచక్యంగా తిప్పికొట్టాయి.కుత్రు ఘటనలో భద్రతా బలగాలపై మావోయిస్టులు మెరుపుదాడికి తిగి పైచేయి సాదించాయని చెప్పవచ్చు.

## 24 గంటలే గడువు

(మొదటి పేజీ తరువాయి..)



తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో ముక్కోటి ఏర్పాట్లపై జరుగుతున్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిఐపీలకు, వీఐపీలకు వేరువేరుగా భారీకేడ్లతో పాటు వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, భక్తులు ఇబ్బందులు పడకుండా శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులు పడవేసే వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడే పడి వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణం మొత్తం శుభ్రంగా ఉండేలా చూడాలని, ఘాటులో, సారపాక నుండి భద్రాచలం పార్కింగ్ ప్రదేశాల వరకు విద్యుత్ కాంతులతో వెదజల్లాలని, దేవస్థానంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు తొక్కిసలాట జరగకుండా పోలీసు దేవస్థానం సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చూడాలని, మంచినీటి సౌకర్యం కొరకు 20 ప్రదేశాలలో ఏర్పాటులు చేయాలని, నాలుగు వాటర్ ట్యాంకర్లు ఎప్పటికప్పుడు గస్తీ తిరుగుతూ ఉండాలని, అధికారులు, పోలీస్ సిబ్బంది వారి బంధువులకు ఫ్యామిలీలకు స్వామివారి దర్శనానికి ప్రాముఖ్యత ఇవ్వకుండా భక్తులకు మాత్రమే దర్శనం చేసుకునేలా చూడాలని, ప్రస్తుతం నిర్మిస్తున్న 138 టాయిలెట్లతోపాటు మొబైల్ టాయిలెట్లు అదనంగా తెప్పించాలని, 8,9,10, తేదీలలో ప్రధాన పండుగగా పరిగణిస్తున్నందున ఏదో తేదీ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందేలా ప్రత్యేక వైద్య కేంద్రాలతో పాటు అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. 9, 10 తేదీలలో మద్యం మాంసం దుకాణాలు పూర్తిగా బంద్ చేయించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రోడ్లకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున దానిలో భాగంగా ఐటీడీఏ ద్వారా ఏర్పాట్లు చేసి కల్చరల్ ప్రోగ్రామ్స్ తెప్పోత్సవానికి ముందు ఆ తర్వాత నిర్వహించేలా చూడాలని, దాంతోపాటు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన కళాఖండాలు, గిరిజన వంటకాలు, కరక్కాయ పొడి తో టీ తయారు చేయడం, ఔషధ గుణాలకు సంబంధించిన ఆహార పదార్థాల అమ్మకాల కొరకు ఏర్పాటుచేసిన స్టాల్స్ పర్యాటకులు సందర్శించి కొనుగోలు చేసేలా చూడాలని, దీని ద్వారా గిరిజనులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని అన్నారు. భక్తుల కొరకు ఏర్పాట్లు చేస్తున్న తాత్కాలిక విడిది గృహాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే భక్తులు ఈ గృహాలలో బస చేసి కిన్నెరసాని, బొజ్జిగుప్ప, బెండలపాడు, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం జరుగు ప్రదేశాలు, మిథిలా స్టేడియంలోని స్వామివారి పూజా కార్యక్రమాలు, తెప్పోత్సవం జరుగు ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక విడిది గృహాలు, సెల్ఫీ పాయింట్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వర్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రగిరీషుడికి భక్తుల నీరాజనం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాల్లోని ఏడవ అవతారమైన నిజరూపాలంకరణ (శ్రీరామవతారం)లో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన అధికారులు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్నీ కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు శ్రీరామవతార విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ... అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్లారు.

**-అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను అబ్బురపరిచారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంకు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భజన, 2 గంటల నుంచి 4 గంటల వరకు విజయవాడకు చెందిన బుర్రా వెంకటపద్మనాభశర్మచే శ్రీభక్త రామదాసు -హరికథ, సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు కూచిపూడి నాట్య అకాడమీ ఆధ్వర్యంలో పసుమర్తి వెంకటరమణచే కూచిపూడి నృత్యప్రదర్శన, 5.30 గంటల నుంచి 6 గంటల వరకు సికింద్రాబాద్‌కు చెందిన ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్‌చే గాత్రం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు పాల్వంచకు చెందిన సంతోషిని నాట్య నిలయం ఆధ్వర్యంలో రమాదేవిచే కూచిపూడి నృత్యప్రదర్శన, 6.30 నుంచి 7 గంటల వరకు భద్రాచలంకు చెందిన ఎస్.వీ.ఎల్.నాట్య నిలయం ఆధ్వర్యంలో ప్రత్యూష ప్రదర్శించిన కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. 7 గంటల నుంచి 7.30 గంటల వరకు వెంపటి శ్యామలచే కర్నాటక సంగీతం, 7.30 గంటల నుంచి 8 గంటల వరకు ఉప్పల్‌కు చెందిన శ్రీలలితచే కూచిపూడి నృత్య ప్రదర్శన, 8 గంటల నుంచి 8.30 వరకు కొత్తగూడెంకు చెందిన భక్త రామదాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో కంచర్ల శ్రీనివాసరావుచే గాత్రం, 8.30 నుంచి 9 గంటల వరకు భద్రాచలంకు చెందిన జయ కూచిపూడి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఎల్.జయమాధురి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. 9 గంటల నుంచి 11 గంటల వరకు భానోదయ నాట్య మండలి (సురభి) ఆధ్వర్యంలో భక్త ప్రహ్లాద - నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు కన్నులారా పరవశించారు.

**-నేడు బలరామవతారంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు మంగళవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో 8వ అవతారమైన బలరామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. "శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి, కృషితో నాస్తి దుర్భిక్షం అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణునికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీబలరామావతారం. సంకర్షణునిగా పిలువబడే బలరాముడు ప్రలంబాసురుడనే రాక్షసుని సంహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మొండిగుడికా గ్రహాల బాధలు తొలగిపోతాయని వేదపండితుల ఉవాచ.

## బొడ్డు నాగేశ్వరరావుకు గాన కోకిల అవార్డు

ఖమ్మం, జనవరి 6: ప్రభాతవార్త



రచన గాయకుడు ఉద్యమ కళాకారుడు బొడ్డు నాగేశ్వరరావు కు గాన కోకిల అవార్డు లభించింది. కడు బీదరికంతో పుట్టి రెక్కాడితే డొక్కాడని నాగేశ్వరరావు ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందినవాడు. తను నమ్ముకున్న గానానే కన్నతల్లిగా భావించి " పాటకే ప్రాణంగా ఆటనే ఆయువు గా పెట్టుకొని బ్రతుకుతున్న బొడ్డు నాగేశ్వరరావుకు ఫీపుల్స్ మూమెంట్స్ సంస్థ అధ్వర్యంలో ప్రతి యేటా సామాజిక కళారంగాలలో విశిష్ట సేవలు చేసిన వారికి పురస్కారం ఈ ఏడాది బొడ్డు నాగేశ్వరరావుకు వరించింది. ముస్తాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి చేతులు మీదుగా నాగేశ్వరరావు కు ఈ పురస్కారం అందుకునాడు. నాగేశ్వరరావుకు ఈ అవార్డు లభించడం పట్లనాతోటి కళాకారులు, స్నేహితులు, ప్రజా పతి నిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

## అనారోగ్యమే కారణమని కుటుంబ సభ్యుల ఫిర్యాదు

*మధిర జనవరి 6 ప్రభాతవార్త*

అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఓ యువతి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కంభంపాటి నందిని (26). కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో చదువు పూర్తి అయిన తర్వాత పట్టణంలోని ఓ వస్త్ర దుకాణంలో గడిచిన 8 ఏళ్లుగా పనిచేస్తుంది. తనకు గుండెకు సంబంధించిన వ్యాధి ఉండడంతో దీనికి సంబంధించి అనారోగ్యానికి గురైన ఈమె గడిచిన నాలుగు రోజులుగా మనోవేదనతో గడిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో మృతురాలు చున్నీతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి ఆమెను తరలించారు. కాగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. మృతురాలు అవివాహిత. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై ఎన్. సంధ్య తెలిపారు. దుకాణం ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళ నమృతురాలు పనిచేస్తున్న పట్టణంలోని దుర్గా రెడీ మేడ్ దుకాణ యజమాని వారం రోజుల క్రితం విధులకు రావద్దు అని అనుచితంగా ప్రవర్తించినట్లు ఆ కారణంతోనే తమ సోదరి మృతి చెందినట్లు ఆరోపిస్తూ దుకాణం ఎదుట గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. సుమారు గంటకు పైగా కొనసాగిన ఈ ఆందోళన నేపథ్యంలో సంఘటన



స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని చక్కదిద్దే చర్యలు చేపట్టారు. జరిగిన సంఘటనపై యజమాని నరేందర్ తో పాటు దుకాణంలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులను అడిగి తెలుసుకున్న ఆత్కూరు గ్రామ మాజీ సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి మృతురాలు కుటుంబ సభ్యులతో ఆందోళనను విరమింప చేశారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకం కావాలి

*మధిర జనవరి 6 ప్రభాతవార్త*

ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పరిధిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో అధ్యాపకులు ఉపాధ్యాయులు మమేకమై మెలగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని ఆదేశించారు. సోమవారం ఆమె జోనల్ అధికారి స్వరూప రాణి తో కలిసి మధిర మండల పరిధిలోని కిష్టాపురం లో ఉన్న బాలుర గురుకుల పాఠశాలను, ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో ఉన్న మౌలిక వసతులను, విద్యార్థులకు అందుతున్న మెనూ, విద్యా బోధన రికార్డుల పరిశీలనను ఆమె చేశారు. విద్యార్థులతో తరగతి గదిలో ఆమె మాట్లాడుతూ మెరుగైన విద్య వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నదని, వీటిని సద్వినియోగం చూసుకొని ఉన్నత స్థితిలోకి ఎదిగేలా లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదవాలని కోరారు. అలాగే విద్యార్థులు ఎక్కువ సమయం గురుకులాలలోనే ఉండేవిధంగా చూడడంతో పాటు వారి యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రేమాభిమానాలతో వారితో మమేకమై మెలగాలని ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని, ఈ భవనాలు పూర్తయితే ప్రైవేటు భవనాలలో కొనసాగుతున్న పలు గురుకులాలను ఇంటిగ్రేటెడ్ స్కూల్





పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని వర్షిని తెలిపారు. ప్రతి గురుకులాలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చిందని తనగుణంగా స్థానిక అవసరాల మేరకు వాటిని ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు అవసరమైన మెలకువలను ఉపాధి శిక్షణ అంశాలపై గురుకుల విద్యార్థులకు బోధనను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులతో పరస్పర సంబంధాలను కొనసాగించాలని ఆమె కోరారు. అలాగే ప్రతి గురుకుల పాఠశాలలో కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్తు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మెరుగైన విద్య బోధనతో విద్యార్థుల్లో నూరు శాతం ఫలితాల సాధనకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గురుకులాల కార్యదర్శి ఆకస్మిక పర్యటన చేసిన సందర్భంగా ఆమె పలు సూచనలను స్థానిక ప్రిన్సిపాల్ లకు అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రాములు ఇతర అధ్యాపకులు ఉన్నారు. పేరెంట్స్ కమిటీ కి చెందిన చప్పిడి వెంకట్రావు చిట్టిబాబు కిరణ్ తదితరులు కళాశాలలో నెలకొన్న సమస్యలపై సెక్రటరీకి వివరించారు. ఇటీవల ముదిగొండ గురుకులంలో మృతి చెందిన విద్యార్థి సాయి వర్ధన్ కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన పరిహారాన్ని అందించాలని, మౌలిక వసతులను అవసరమైన ఫర్నిచర్ ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆమె త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# కమ్యూనిస్టుల ఆవశ్యకత పెరిగింది- ఏడాదిలో కాంగ్రెస్ చేసిందేమిటి..?

*తల్లాడ, జనవరి 06, ప్రభాతవార్త*

కేంద్ర నిధులు రాబట్టడం కోసం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కోసం ప్రభుత్వం హడావిడి చేస్తుంది తప్ప ఎన్నికలు నిర్వహించాలనే చిత్త శుద్ధి కాంగ్రెస్‌కు లేదని జిల్లా సీపీఎం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. సోమవారం దొడ్డా కృష్ణయ్య భవన్‌లో చలమాల విఠల్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడుతూ సంపదను సృష్టిస్తామని చెప్పి అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని తీసుకెళుతున్నారని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోన్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీల ఆవశ్యకత పెరిగిందన్నారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేసే






విధంగా ప్రభుత్వంపై నిరంతరం పోరాటాలు చేసేందుకు సిపిఎం కార్యకర్తలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. 70 ఏళ్ళ రైతు నాయకుడు జగదీప్తి రైతుల కోసం చేపట్టిన నిరాహారదీక్ష 42 రోజులకు చేరుకుందని, ఆయన పరిస్థితి విషమంగా ఉందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించాలని నున్నా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజవర్గ ఇంఛార్జి మాచర్ల భారతి, జాజిరి శ్రీనివాసరావు, తన్నీరు కృష్ణార్జునరావు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మాదాల వెంకటేశ్వరరావు, ఐనాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

## రెపరెపలాడిన ఎర్రజెండాలు...

తల్లాడలో నియోజకవర్గ వర్క్‌షాప్ ఏర్పాటు సందర్భంగా ఎర్రజెండాలతో సీపీఎం కార్యకర్తలు హాజరు కాగా రెపరెపలాడాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఎం కార్యకర్తలు దొడ్డా కృష్ణయ్య భవనం నుండి రింగ్ రోడ్డు, ఖమ్మం రోడ్డు వరకు ఎర్రజెండాలు పట్టుకుని నినాదాలు చేసుకుంటూ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఆకర్షణగా మారింది.

# నేరాలు-దారుణాలు

## ప్రజావాణికి హాజరై.. సెల్‌ఫోన్‌తో కాలక్షేపం..?

## ప్రజాసమస్యలు పట్టని ఆర్అండ్‌బీ ఏఈ




*కూసుమంచి, జనవరి 6 (ప్రభాతవార్త) :*

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి హాజరైన ఓ అధికారి తనకేమీ బాధ్యతలేనట్లుగా వ్యవహరించిన తీరు పలువురు అసహనం వ్యక్తంచేస్తున్నారు. కూసుమంచి మండల ఆర్అండ్ బీ ఏఈ దేవేందర్ తాను ప్రజావాణి హాజరుపట్టికలో సంతకం చేసి, కార్యాలయంలో తనకు కేటాయించిన సీట్లో కూర్చోకుండా ఆరుబయట తనఫోన్‌లో కాలక్షేపం చేయడం ఏంటని జోరుగా చర్చనీయాంశమైంది. తహసీల్దార్ కార్యాలయానికి ఎంతోమంది తమసమస్యలు విన్నవించేందుకు వస్తుంటారు. అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉండాలనేది నిబంధన. కానీ తనకేమీ పట్టనట్లు ఏఈ వ్యవహరించడం ఏంటని మండిపడుతున్నారు. గతవారం కూడా ఆయన కనీసం తహసీల్దార్‌కు సమాచారం కూడా ఇవ్వకుండా ప్రజావాణికి హాజరుకాలేదని, ఈ వారం హాజరైనా అందుబాటులో ఉండకుండా తన ఇష్టారాజ్యంగా సెల్‌ఫోన్ చూస్తూ కాలక్షేపం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

### ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి..

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజాసమస్యలు పట్టించుకోకుండా సెల్‌ఫోన్ చూస్తూ కాలక్షేపం చేసిన ఏఈ దేవేందర్‌పై శాఖపరమైన చర్యలు చేపట్టి, ఉన్నతాధికారులు ప్రజావాణిపట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరించకుండా చూడాలని, ఇంకోసారి ఏ అధికారి విధులపట్ల అలసత్వం వహించేవారిపట్ల కఠినంగా ఉండాలని మండలప్రజలు కోరుతున్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న28.8 టన్నుల రేషన్ బియ్యం పట్టివే త

*కారేపల్లి జనవరి 5 ప్రభాతవార్త*



అక్రమంగా రవాణా చేస్తున్న లారీ ట్రాలీ తో లోడ్ చేసి ఉన్న28.8 టన్నుల రేషన్ బియ్యాన్ని సింగరేణి మండలం పంతులు నాయక్ తండ గ్రామం వద్ద సోమవారం సోమవారం తెల్లవారుజామునటాస్క్ ఫోర్స్ లోకల్ పోలీసు సహాయంతో పట్టుకున్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తులారీ నెంబర్ గిలీ 02గి0009 అదేవిధంగా ట్రాలీతిశి 023త్రి691ని పట్టుకొని సీజ్ చేసి కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనికి సంబంధించి లారీ డ్రైవర్ సంతోష్ టాటా ట్రక్ డ్రైవర్ భూక్య నాగరాజు నిర్వాహకుడు భానోత్ కోటేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ రాజారామ్ తెలిపారు.

## వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్ష ణ

*ఇల్లెందు అర్బన్ జనవరి6( ప్రభుత్ వార్త )*

జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జి.యం కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఉపరితల గనుల పరిసర ప్రాంతల యువకులకు, భూనిర్వసితులకు, వారి పిల్లలకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ గా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తుకై కనీస అర్హ త10 వ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. హెవీ గూడ్స్ వెహికల్ లైసెన్స్ నందు 3 సం.రాల అనుభవం కలిగి ఉండాలనీ,ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లందు ఏరియా లోని యం.వి.టి. కార్యాలయంలో సంబంధించిన పత్రాల జిరాక్స్ లు విద్యఅర్హత, కుల ధృవీకరణ పత్రం,వయసు నిర్ధారణ, చిరునామా, హెవీ మోటార్ లైసెన్సు జోడించి ఈ నెల 15 లోపు ధరఖాస్తులు అందజేయాలనీ కోరారు.




# స్వచ్ఛంద సంస్థల సేవలు భేష్

**-790 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లను నిర్వహించడం అభినందనీయం**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్‌ల సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతమైంది. ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ శిబిరం వద్దకు చేరుకుని స్వచ్ఛంధ సంస్థలు చేపట్టిన స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అంధత్వ నివారణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ కార్యక్రమానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో సికిల్‌సెల్ ఎనిమియా, తలసేమియా ఎక్కువగా ఉందని వాటి నివారణ కొరకు, చికిత్స కొరకు, సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సికిల్‌సెల్ ఎనిమియా, తలసేమియా వార్డును అభివృద్ధి పరుస్తామని, పుట్టుకతో రక్త హీనత కలిగిన పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం కింద చేపడతామని, రక్తదాన శిబిరాల నిర్వహణకు ప్రణాళిక చేపడతామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ యస్.వెంకటపుల్లయ్య, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ యం.రామకృష్ణ, ఆర్.ఎం డా. సంతోష్‌లు మాట్లాడారు. అనంతరం ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా కలెక్టర్ అనుమతి ద్వారానే పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, వారి పూర్తి సహకారం, సూచికల ద్వారా ఈ శిబిరం విజయవంతం చేశామని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. డిసిహెచ్ఎస్ డా.రవిబాబు, డిఎంహెచ్వోల డా.భాస్కర్ నాయక్, సహకారంతో శిబిరం నిర్వహించినట్లు ఈ శిబిరంలో ఇప్పటి వరకు 790 మందికి కంటి 19 బృందాలుగా ఆపరేషన్లు నిర్వహించామని,1100 మందికి 5 దశల వారీగా కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, జి. రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, శ్రీనివాస్, డా. భాను ప్రసాద్, డా.వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, ఎస్ఎస్వి రామారావు, డా. సంతోష్, రామలింగేశ్వరరావు, డా.స్వామి,ఎ.జగదీష్,శివ శంకర్ నాయుడు,బి. రామకృష్ణ, ఉమా మహేశ్వరరావు, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజరూపంలో పర్ణశాల రామయ్య దర్శనం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో సోమవారం శ్రీసీతారామచంద్రస్వామి వారు నిజరూపం (శ్రీరామవతారం)లో భక్తులకు దర్శనమిచ్చారు. లోకకంఠకులైన రావణ కుంభకర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామవతారం. వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదనిఅదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా వుండాలో ఆచరించి చూపించిన ఆదర్శపురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్యగ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుంచి విముక్తిని పొందుతారని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిజరూపంలో ఉన్న స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై గల సింహాసనంపై కూర్చోబెట్టి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లను చేశారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భీమవరంకు చెందిన పీ.రామాంజనేయులుచే శ్రీసీతాకళ్యాణం - హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను, కోలాటాలు, వేదమంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల నడుమ, తిరువీధి సేవను నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లారి రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, పాల్గొన్నారు.

-నారచీరల ప్రదేశంలో కంచె ఏర్పాటు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని సీతమ్మవారి నారచీరల ప్రదేశంలో భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా నారచీరల ప్రాంతం వద్ద దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కంచెను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అలరించిన హనుమాన్ చాలీసా పారాయణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా భద్రాచలంలోని మిథిలా స్టేడియం ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం పలువురిని అలరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్, దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మాచార్య, కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వరరాగసుధ భజన మండలి బృందం కళాకారులచే శ్రీరామరక్షాస్తోత్రం హనుమాన్ చాలీసా పారాయణం 11 పర్యాయాలు గోవిందనామాలు, శ్రీరామ నామసంకీర్తన, భజన కార్యక్రమం, మిథిలా స్టేడియం ప్రాంగణం నందు నిర్వహించారు. చూపరులను మంత్రముగ్ధులను చేసింది. ప్రాంగణమంతా జైశ్రీరామ్ అంటూ నినాదాలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షురాలు జవ్వాజి వరలక్ష్మి, కార్యదర్శి కొల్లు సునీత, సభ్యులు మాధవి, రామలక్ష్మి, మణి, సుశీల, అరుణ, రూప్సీ, టోలక్ రమణ, తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 9న జిల్లా కలెక్టర్ రేట్ ఎదుట జరిగే రైతు ప్రదర్శనను జయప్రదం చేయండి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

జనవరి 9న జిల్లా కలెక్టర్ రేట్ ఎదుట జరిగే రైతు ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి సోమవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రైతు పంటలకు ధరలు నిర్ణయం చట్టబద్ధం చేయాలని, రైతు రుణమాఫీ సమగ్రంగా అమలుచేయాలనీ, అటవీ హక్కుల చట్టం సమగ్రంగా అమలుజరిపి, అర్హులందరికీ పోడుపట్టలివ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వాలనీ, భూభారతి లో సమగ్రంగా సర్వే జరిపి సాగు దార్లందరికి పట్టాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఇండ్లు, లేనివారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, స్థలం వుండి నిర్మించ చేసుకోలేని వారికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరి 9 నకొత్తగూడెం జిల్లా కలెక్టర్ రేట్ ఎదుట ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ కేంద్ర కా ర్యవర్గం పిలుపుమేరకు జరిగే దర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను పోస్టరును అశోక్ నగర్ కాలనీ, భద్రాచలంలోని సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెచ్చెల రంగారెడ్డితో పాటు కల్పన ,సాయన్న, శివ ,వీరభద్రం, భీమరాజు, మల్లేశ్వరి , కుమారి శారద, భాస్కర్,శాంతమ్మ ,షకీరా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలో సత్తా చాటిన భద్రాద్రి జిల్లా వాసులు

*భద్రాచలం, ప్రభాతవార్త :*





హైదరా బాదులో జరుగుతున్నటువంటి 11వ తెలంగాణ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో బూర్గంపాడు మండలా నికి సంబంధించిన టువంటి కొయ్యగూడ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కనితి కృష్ణవేణి,భద్రాచలంకు చెందిన రిటైర్డ్ ఆర్మీ పర్సన్ మారంరెడ్డి రవి సత్తా చాటారు. స్పోర్ట్స్ మీద మక్కువతో మాస్టర్ అథెలిటిక్స్‌లో రాష్ట్రస్థాయిలో లాంగ్ జంపులో కృష్ణవేణి రెండవ స్థానం సాధించారు. 100 మీటర్ల పరుగు పందెంలో థర్డ్ ప్లేస్, రిలే 4.100లో సైతం బ్రాంజ్ మెడల్ గెలిచారు. అదేవిధంగా రవి లాంగ్ జంప్, 400ల మీటర్ల పరుగులో బ్రాంజ్ మెడల్‌లను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యోగేందర్ రెడ్డి,రాజేంద్ర ప్రసాద్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.మహీధర్, జిల్లా కోచ్‌లు కృష్ణవేణిని అభినందించారు.

## హెల్మెంట్ ధరించుకో ... ప్రాణాలను కాపాడుకో ...

**-హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న వాహనదారులకు పోలీసుల అవగాహన**

**-ఎక్కువ ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడంతోనే మృత్యువాత**

**-దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని అనుకోని ప్రమాదాలు సంబవిస్తే హెల్మెట్ ధరించడం వల్ల తమ ప్రాణాలను కాపాడుకోగలుగుతారని దుమ్ముగూడెం సీఐ బొడ్డు అశోక్‌బాబు తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా సోమవారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామం వద్ద రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా మోటార్ సైకిళ్ళను నడుపుతున్న వాహనదారులను ఆపి పలు సూచనలు, అవగాహన కల్పించారు. 2024వ సంవత్సరంలో దుమ్ముగూడెం మండలంలో జరిగిన అన్ని రకాలుగా జరిగిన రోడ్డు ప్రమాదాలలో 17 కేసులు నమోదు అయ్యాయని, ఆ ప్రమాదాల్లో 12 మంది వాహనదారులు చనిపోయారని, మృత్యువాత పడ్డ వారిలో అందరు హెల్మెట్ లేకపోవడంతో తలకు బలమైన గాయాలు తగిలి చనిపోయారని, హెల్మెట్ ధరించి ఉంటే తమ ప్రాణాలు నిలబడేవని, వాహనదారులకు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు సంబంధించిన సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఉదాహరణగా చూపిస్తూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. దుమ్ముగూడెం ఎస్సై టీ.గణేష్, పలువురు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలపై వినూత్న నిరసన





**- దున్నపోతు మెడకు ఆరు**

**గ్యారెంటీలు కట్టిన బీఆర్ఎస్ నేతలు**

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 6 - ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పిలుపుమేరకు లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీల కరపత్రాలను దగ్ధం చేసి దున్నపోతుపై ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఊరేగించి బొందల గడ్డ బొంద పెట్టడం జరిగినది రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావంగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో చాతకొండ రోడ్డు సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కింద ఎకరాకు పెట్టుబడి సాయం రూ.15వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనేక వాగ్దానాలు చేసి, మాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఆరో గ్యారెంటీ కింద ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదంటే తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారని, దాన్ని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ప్రశాంతినగర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, లోతు వాగు మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, బిఆర్ఎస్ టీ ట్రైపు మునీర్ బాయ్, రైతులు గూగులోత్ బద్రు బొడ రాము, బాలు నాయక్, అజ్మీర విజయ్ కుమార్, రాజవరపు మురళి. మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం

*పాల్వంచ టౌన్, జనవరి 6 - ప్రభాతవార్త:*

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలనీ, తద్వారా చెడువ్యసనాలకు దూరం కావాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాత పాల్వంచలో సాయినగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... నేటి యువత చెడు వ్యసనాలకులోనై, తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారనీ, వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడు వ్యసనాలు దూరం అవుతాయని అన్నారు. క్రీడలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయనీ, ఆరోగ్యవంతమైన క్రీడలు నేటి యువతకు ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు. క్రికెట్ పోటీలు ప్రారంభించడానికి పాత పాల్వంచ సాయినగర్ వచ్చిన కొత్వాలకు




మహిళలు, క్రీడాకారులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. టోర్నీ నిర్వాహకులు కొత్వాలను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ యూత్, టోర్నీ నిర్వాహకులు గంగపురి శశి, కాకాటి సంపత్, కంచర్ల ప్రవీణ్, కంచర్ల అనిల్, గంగపురి సతీష్, చర్ల నాగరాజు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, జగన్నాధం అజిత్, కందగట్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

*కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

– గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.....

1. సుజాతనగర్ మండలం లక్ష్మీపురంతండా లో నివాసం ఉంటున్న బోడ రామ అనే రైతు ఆర్ఓఎఫ్ఆర్ అటవీ హక్కుల పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్నానని, తనకి ఉన్న ఎకరం 30 గుంటల వ్యవసాయ భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా 20 సంవత్సరాల క్రితం టేకు చెట్లను వేయడం జరిగిందని, టేకు చెట్లు పెద్దగా పెరగడం వల్ల పంటలు దిగుబడి రావటం లేదని, కావున ఉన్న 30 టేకు చెట్లను నరికి అమ్ముకొనుటకు అనుమతి ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ సెక్షన్ సూపర్డెంట్ ఎండార్స్ చేయడం జరిగింది.



2. టేకులపల్లి మండలం బద్రు తండా గ్రామపంచాయతీలో నివాసముంటున్న చింతా లక్ష్మీకాంత సర్వే నెంబర్ 941/1అ, ఖాతా నెంబర్ 5113 విస్తీర్ణం 8 గుంటలు, తన తల్లి పేరున ఉన్న భూమి విస్తీర్ణం 8 గుంటలు మొత్తం 16 గుంటలు భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కొరకు పలుమార్లు తాసిల్దార్ కార్యాలయంకి తిరిగినప్పటికీ న్యాయం జరగలేదని తగిన న్యాయం చేయవలసిందిగా చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్స్ సూపర్డెంట్ కి ఎండార్స్ చేయడం జరిగింది.

3. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మధుర బస్తి లో నివాసం ఉంటున్న ఎం ఏ రియాజ్ తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సమస్త ఆపరేషన్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కార్యాలయం మీకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసి ఉన్నానని, దరఖాస్తు చేసి నెల రోజులు దాటిన ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు అని కావున పెట్టిన సమాచార దరఖాస్తు పూర్తి పారదర్శకంతో సమాచారం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం సి సెక్షన్ సూపర్ టెంట్ కు ఎండార్స్ చేయడం జరిగింది.

4. ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామం లో నివాసం ఉంటున్న రామ్మోహన్రావు మామిడి గుండాల గ్రామంలో సర్వే నంబర్లు 130/2దీ/5/1,105/3, 80,81,130/2దీ/5/3 లో గల మా వారసత్వ భూమిలో కొంతమంది అక్రమంగా బోర్లు వేయుచున్నారని, కావున బోర్లు వేయకుండా నిలుపుదల చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం తాసిల్దార్ కు ఎండార్స్ చేయడం జరిగింది.

5. సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ గుడి వెనుక వీధిలో గత ఎనిమిది నెలల నుండి త్రాగునీరు రావడం లేదని, మా బోరులలో నుండి మురికి నీరు వస్తుందని కావున మా సమస్యను పరిష్కరించి, త్రాగునీరు ఇప్పించగలరని ఆమస్తులు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం బూర్గంపాడు ఎంపీడీవో కు ఎండార్స్ చేయడం జరిగింది.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో పరిపాలన అధికారి రమాదేవి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నర్సింగ్ సిబ్బంది సేవలు మరువ లేనివి...



*కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:*

నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నర్సింగ్ సిబ్బంది సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జతేష్ పాటిల్ అన్నారు. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) హాల్ నందు ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1, గ్రేడ్2, హెడ్ నర్సుల అభినందన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఎంతో ఒత్తిడితో రోగులకు అందుబాటులో ఉంటూ రోగులకు సేవ చేస్తూ, రోగికి వైద్యునికి మధ్య అనుసంధానంగా వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సింగ్ సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఎన్ని వత్తిళ్లు ఉన్నా కూడా రోగికి వైద్యం అందించడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న నర్సులను ఆయన ప్రశంసించారు. వృత్తిలో భాగంగా ఎటువంటి సమస్యలు ఉన్న తానున్నానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లాలోని టివివిపి ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రాధారుక్మిణి, డాక్టర్ సునీల్ మజ్నేకర్, డాక్టర్ హర్షవర్ధన్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేరళలో రెజ్లింగ్ అకాడమీ ఎంపికలు

*కొత్తగూడెం టౌన్, జనవరి 6 - ప్రభాతవార్త:*



ఈ నెల 11 తేదీన కేరళ రాష్ట్రం తలస్సేరిలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెజ్లింగ్ అకాడమీలో బాలికల ప్రవేశానికి ఎంపిక పోటీలను కేరళలోని తలస్సేరి రెజ్లింగ్ అకాడమీలో నిర్వహించనున్నారు. ఆసక్తి కలిగిన 12 నుండి 15సం రాల లోపు బాలికలు ఎంపిక పోటీలలో పాల్గొనవచ్చునని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు ఎంపిక పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఒరిజినల్ పుట్టిన తేదీ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్స్, రెజ్లింగ్‌లో గెలుపొందిన సర్టిఫికెట్లు, డాక్టర్ ఫిట్నెస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, 2పాస్ పోర్ట్ ఫోటోలతో ఎంపికలకు హాజరుకావాలని ఎంపిక పోటీలలో బాలికలు కనబరిచిన ప్రతిభను ఆధారంగా రెజ్లింగ్ అకాడమీకి ఎంపిక చేయడం జరుగుతుందని కాశీ హుస్సేన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు అన్ని ఉచిత వసతి సౌకర్యాలతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాలకు 9949761181 నంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

## అఖిల భారత ప్రజాతంత్ర సమైక్యలో సభ్యులుగా చేరండి

*పెనుబల్లి, జనవరి 06, ప్రభాతవార్త*

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం పెనుబల్లి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ లంకపల్లి, కొత్త లంకపల్లి, మండాలపాడు గ్రామాల్లో ఒక్క రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 400 మందిని చేర్పించడం జరిగిందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఆందోళన నిర్వహించుటకు ప్రజావేదికను ఏర్పాటు చేయడానికి సభ్యత్వ నమోదు అనేది అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మాదాసు నాగేశ్వరి, పద్మప్రియ, రజని, రమణమ్మ, సరస్వతి, కృష్ణవేణి, చింతల జ్యోతి పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన సామాజిక బాధ్యత

## - బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ




*కొత్తగూడెం లీగల్, జనవరి 6 - ప్రభాతవార్త:*
ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగ పేదరికానికి దూరంగ జీవించగలుగుతారాని కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నాయకులగూడెం గ్రామం, సుజాతనగర్ మండలంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆధాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగంను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం కొరకు ప్రభుత్వాలు పాటు పడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, తిమ్మిరి నరేంద్రబాబు, మేకల దేవేంద్ర, ఎస్. కె.అంకుష్ పాషా, సుజాతనగర్ ఏఎస్ఐ, లెక్చరర్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు



*జూలూరుపాడు, జనవరి 6 - ప్రభాతవార్త:*
వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువలతో సత్కరించి బాలాజీ క్యాలెండర్ను అందజేశారు ఆయురారోగ్యాలతో తులతూగాలని ప్రజలకు మరిన్ని సేవలు అందించి అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషిచేసి మరింత పేరు ప్రతిష్టతలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి: సిఐ ఇంద్రసేనారెడ్డి



*జూలూరుపాడు, జనవరి 6 - ప్రభాతవార్త:*
వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని సిఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం గుండెపూడి క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు ప్రమాదా లు ,డ్రైవింగ్ చేసే సమయంలో పాటించవలసిన నియమాల గురించి డ్రైవర్లకు స్థానికులకు అవగాహన కల్పించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు అనంతరం పలు వాహనాలకు రేడియం స్టిక్కర్లను అంటించారు ఈ కార్యక్రమంలో బాదావత్ రవి, చండుగొండ ఎస్సై శివరామకృష్ణ అన్నపరెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట హమాలీల ధర్నా



*కొత్తగూడెం టౌన్, జనవరి 6 - ప్రభాతవార్త:*
రాష్ట్ర వ్యాప్త కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలో భాగంగా జిల్లా సివిల్ సప్లై హమాలీస్ జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ... గత నాలుగు నెలలుగా సివిల్ సప్లై కమీషనర్‌తో గత ఒప్పందం కాలం పూర్తి అయిందని డిమాండ్ చేశారు. వీటిపై చర్చలు జరిగింది ఒప్పందం కూడా కుదిరింది. ఈ ఒప్పందం ఆధారంగా వారం లోగ జి ఓ విడుదల చేస్తామని కమీషనర్ హామీని నిలబెట్టుకో లేక పోయారని అన్నారు. వెంటనే పెంచిన హమాలీ రెట్ల జి ఓ ను వెంటనే విడుదల చేసి, బకాయిలు చెల్లించాలని, ఒప్పుకున్నా డిమాండ్స్ పెంచిన బోనస్, కుట్టుకులి, మహిళా కార్మికుల పెంచిన జీతం, ఐ డి కార్డులు ఇవ్వాలని తదితర ఒప్పుకున్నా డిమాండ్ లకు ఆర్డర్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గెడ్డది నగేష్ ,సదానందం , రమణయ్య , దుర్గయ్య , ద్వ్రి రాష్ట్ర నాయకులు వంగూరి రాములు , బ్రహ్మచారి , తదితరులు పాల్గొన్నారు ,

# రైతుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ..

## - ఏడాది కాలంగా రైతులకు బాకీ పడ్డ పైసలు తక్షణమే చెల్లించాలి ..

## - మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ

*కొత్తగూడెం టౌన్, జనవరి 6 - ప్రభాతవార్త:*



నాటి బిఆర్ఎస్ హయాంలో రైతును రాజును చేస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రైతు భరోసా కింది రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ.12వేలు మాత్రమే ఇస్తామని మోసం చేసిందని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని, ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండించారు. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.15వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనేక వాగ్దానాలు చేసి, మాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఆరో గ్యారెంటీ కింద ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదంటే తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందే చెప్పారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఏడాది కాలంగా రైతులకు బాకీ పడ్డ రైతు భరోసాను తక్షణమే చెల్లించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు.

# ప్రగతి వనం పార్క్‌ను సందర్శించిన ఏరియా జీఎం

*రుద్రంపూర్, జనవరి 6 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేంరాజు సోమవారం రుద్రంపూర్‌లోని ప్రగతివనం పార్క్, చెరువును, బతుకమ్మను నిమజ్జనం చేసే ఘాట్ ను అలాగే నూతనంగా నిర్మించిన ట్యాంకుబండ్ ను అలాగే ఆర్చ్ నిర్మాణం కొరకు స్థలమును అలాగే పార్కును సందర్శించడానికి వచ్చిన వీక్షకుల వాహనాలను పార్కింగ్ చేయి స్థలాలను పెంచాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అలాగే చెరువులో బోటింగ్ కు కావలసిన పనులను పూర్తి చేయాలని ఎజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ గారికి ఆదేశించారు.ప్రగతి వనం పార్క్ ను ఇంకా నూతనంగా ఆధునికరించాలని అందుకు అవసరమైన వసతులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి మరియు ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇంచార్జ్ ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, డిజిఎం (పర్సనల్ ) బి. శివ కేశవరావు, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేష్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, జీకే ఓ సి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ మధుకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీ శ్రీనివాసరావు, డివై.ఎస్.ఈ (సివిల్) అచ్యుతరామయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# నరసింహారెడ్డి, జనక్ ప్రసాద్‌లకు ఘన సన్మానం



*రుద్రంపూర్, జనవరి 6 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమక్షంలో కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా ప్రమాణ ప్రమాణ స్వీకారం చేసిన సంకేపల్లి నరసింహారెడ్డి, జనక్ ప్రసాద్‌లను సోమవారం హైదరాబాద్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనకుప్రసాద్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో కనీస వేతనాలుసలహా మండలి చైర్మన్ మాకిస్తూ కార్మిక కర్షకులపై ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్ అందరు సహాయ సహకారాలతో రాబోవు అతి తక్కువ కాలంలో, మినిమం వేజెస్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ... నాకు పదవి ఇచ్చిన వారికి, ఇక్కడ వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబర్రావు, అన్ని ఏరియాలో ఐఎన్టీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో హెడ్‌కానిస్టేబుల్ ప్రతిభ




*కొత్తగూడెం లీగల్, జనవరి 6 - ప్రభాతవార్త:*
కొత్తగూడెంకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి.వీరభద్రం 11వ తెలంగాణ స్టేట్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో మూడు మెడల్స్ సాధించి జాతీయ స్థాయిలో జరిగే పోటీకి ఎంపికయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో 1500 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, 5 కిలోమీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో వెండి పథకాలు సాధించారు. ఓపెన్ క్యాటగిరీలో 50 ప్లస్ ఏజ్ గ్రూప్ కు నిర్వహించిన ఈ పోటీలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనగా వీరభద్రం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అరుదైన ఘనత సాధించారు. భద్రాద్రి కోతగూడెం జిల్లా పోలీస్ శాఖలో ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఎంటి వింగ్ విభాగంలో హెచ్‌సీగా వీరభద్రం పని చేస్తున్నారు. సిఐ చెన్నూరి శ్రీనివాస్ వద్ద విధులు నిర్వహిస్తున్న వీరభద్రంకు సిఐ సహాయ సహకారం, ప్రోద్భలంతో రాష్ట్ర స్థాయిలో రాణించి ఈ నెల 31 నుండి ఫిబ్రవరి3 వరకు కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించారు.

# రోడ్డు భద్రత మహోత్సవాలపై అవగాహన

*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలపై త్రీటౌన్ సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రైల్వే స్టేసన్, సూపర్‌బజార్ ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# మధిరలో ప్రభుత్వ స్థలాలను రక్షించండి

మధిర జనవరి 6 ప్రభాతవార్త

మధిర పట్టణంలో విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని తక్షణమే వీటిని రక్షించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబును కలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, మధిరలో వివిధ ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన భూములను రికార్డులను తారుమారు చేసి కొంతమంది భూకబ్జాదారులు బడా నాయకుల ముసుగులో విలువైన ప్రభుత్వ భూములను నాలాలను ఆక్రమించుకోవడమే కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో కోట్ల రూపాయలను ఆర్జించారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా మధిర




రెవిన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా డొంకలుగా నాళాలుగా గుర్తించబడిన స్థలాలను కబ్జా చేశారని, వీటిని చూస్తూ కూడా అధికార యంత్రాంగం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగామధిర పట్టణంలో హిందూ స్మశానవాటికకు సంభందించిన 10 ఎకరాలు 26 కుంటల భూమిలో కొంతభాగాన్ని. మధిర లీది కాలనీ నుండి మార్కెట్ యార్డ్ వరకూ గల డొంకను. మధిర చెరువు అలుగు, పక్కన గలకడొంకను, భరత్ కాలేజీ దగ్గర ఉన్నటువంటి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి చెందిన షుమారు 2 ఎకరాల భూమిలో కొంతభాగాన్ని. కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ పేరుతో క్రయవిక్రయాలు చేశారని తాసిల్దార్ కు వివరించారు. పట్టణంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి అట్టి భూముల్లో ఉన్న ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని బెజవాడ రవి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ సహాయకార్యదర్శి మంగళగిరి రామానుజం, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు సిరివేరు శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
## ...స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి..

చింతకాని డిసెంబర్ 6 ప్రభాత వార్త

వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మదిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ ఆరు అబద్ధాలాడి అధికారములోకి వచ్చి హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన దుయ్యబట్టారు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన రైతుబంధు, దళిత బంధు,రైతు బీమా ,రుణమాఫీ ,కేసీఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మి , వంటి అనేక సంక్షేమ పథకాలను నిలిపి వేయటం సిగ్గుచేటు అన్నారు మాయ మాటలతో అమలు



కానీ ఆరు గ్యారెంటీలను హామీలు ఇచ్చి ప్రజల్ని మోసగించారని ఇలాంటి దుర్మార్గమైనటువంటి ప్రభుత్వాన్ని ఎండగట్టి వారికి బుద్ధి చెప్పాలన్నారు పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య నాయకులు బొడ్డు వెంకట రామారావు వంకాయల పాటి లచ్చయ్య మంకిన రమేష్ మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు వేముల నరసయ్య ఆళ్ళ పానకాలరావు సామినేని అప్పారావు జావీద్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దారు ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రేషన్ షాప్ డీలర్స్..

.బోనకల్. ప్రభాతవార్త,,



స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పూనమ్ చందర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోనకల్ మండల రేషన్ షాప్ డీలర్లు ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు రమాదేవి గుగులోత్ లక్ష్మణ్ పాల్గొని డీలర్లకు పాలు సూచనలు తెలియజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల జాయింట్ సెక్రెటరీ సుంకర రామారావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బంధం అచ్చయ్య, మండల అధ్యక్షుడు తోట లింగయ్య, రేషన్ డీలర్లు బోనకల్ రేషన్ డీలర్ అశోక్, రాయన్నపేట డీలర్ పురుషోత్తం , ఆలపాడు డీలర్ సత్తార్ మియ ,చిన్నబీరవల్లి డీలర్ గతం రమేష్ బాబు, బాలరాజు మోటమర్రి డీలర్ చిట్టిమోదు రమాదేవి, రావినూతల కోల కొండ, బోనకల్ డీలర్ భూక్య వరలక్ష్మి,సైదా నారాయణపురం డీలర్ శరత్ బాబు పాల్గొని వ్యక్తిగతంగా తాసిల్దార్ శుభాకాంక్షలు తెలియజేసినారు

## తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్

,... బోనకల్. ప్రభాతవార్త,,

బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు రైతు సమస్యలపై తాసిల్దార్ కు టిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బంధం శ్రీనివాసరావు, కాకాని శ్రీనివాసరావు, వేమూరి ప్రసాద్, ఇటుకల శ్రీనివాసరావు, ప్రసాద్ పారా ప్రసాద్ నాగేశ్వరావు, లక్ష్మయ్య, రవీందర్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## భూమి లేని నిరుపేదలకు రూ.12 వేలు ఇవ్వాలి

బోనకల్: ప్రభాతవార్త,,

తెలంగాణ రాష్ట్రంలోని భూమిలేని నిరుపేదలకు తక్షణమే రూ.12 ఇవ్వాలని ప్రభుత్వాన్ని సీపీఐ మండల సహయ కార్యదర్శి ఆకెన పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి లేని నిరుపేదల సంక్షేమం గురించి ప్రజాపాలన ప్రభుత్వం ఆలోచిస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారని అన్నారు. ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు ప్రతి కుటుంబానికి ప్రతి యేటా రూ.12 వేలు అందజేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజైన డిసెంబర్ 28న రూ.12 వేలు ఇచ్చే పథకాన్ని శ్రీకారం చేపడతామని, మొదటి విడతలో రూ. 6వేలు, రెండవ విడతలో మరో రూ. 6వేలు ఇస్తామని డిప్యూటీ సిఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు భట్టీ విక్రమార్క మల్లు మీడియా ముఖంగా తెలిపారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టి భూమి లేని నిరుపేదలకు మొదటి విడత రూ.6 వేలు అందజేయాలని కోరారు. వీటితో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. రైతులకు సక్రమంగా రుణమాఫీ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అర్హులైన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పల్లెలన్నీ అభివృద్ధి...

చింతకాని. ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో పల్లెలన్నీ సస్యశ్యామలం అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలో వందనం గ్రామంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ పాషా, గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్ల శంకుస్థాపన లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరువ తో మధిర నియోజకవర్గంలో ప్రతి పల్లెలో అభివృద్ధి



ముందుందని రాబోయే నాలుగు సంవత్సరాలలో రోడ్లు లేని గ్రామాలను మనం చూడబోతున్నమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి పందిల్లపల్లి ఎంపీటీసీ ఒర్సు వీరభద్రం, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల నాయకులు వనం చిన్నప్ప తడికమల్ల రమేష్ మైనార్టీ మండల నాయకులు షేక్ మసీద్ షేక్ ఖాసిం కంసాన్ శేషు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రూ. 15000 ఇవ్వాలి తాసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ధర్నా

మధిర జనవరి 6 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ విధానాలకు నిరసనగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు మధిర పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు చావా వేణుబాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన విధంగా రైతు భరోసా రూ. 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే అమలు చేయాలని మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరిగే శ్రీను, కటికల సత్యనారాయణ రెడ్డి, నాగబాబు, గిరి, చిత్తారు నాగేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కౌన్సిలర్ అప్పారావు, నవరం వెంకటేశ్వర్లు, రాంబాబు, ఆళ్ల నాగబాబు, ఉమామహేశ్వరరావు, గంగరాజు, రాయుడుభద్రయ్య, పరిటాల పూర్ణచంద్రరావు, వీరంశెట్టి



కృష్ణారావు, బొగ్గుల వీరారెడ్డి, పెద్ద నాగిరెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రతికా రంగంలో 'వార్త'కు సుస్థిర స్థానం

**- వాస్తవిక కథనాలతో ప్రజలకు మరింత చేరువ**

**- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

*కొత్తగూడెం లీగల్, జనవరి 6 - ప్రభాతవార్త:*

ప్రస్తుత పోటీ ప్రపంచంలో... మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా పరుగులు పెడుతున్న తరుణంలో పత్రికా రంగంలో 'వార్త' జాతీయ పత్రిక సుస్థిర స్థానం ఏర్పర్చుకుందని, తనకంటూ ఒక ప్రత్యేకత ఉందని, వాస్తవిక కథనాలతో ప్రజలకు మరింత చేరువవుతోందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. వార్తా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వార్తా పత్రిక క్యాలెండర్‌ను ఆయన ఛాంబర్‌లో



ఆవిష్కరించారు. యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యలను బహిర్గతం చేస్తూ ఇటు అధికారులు, అటు ప్రజల మధ్య వారధిగా ఉన్న పత్రిక వార్తా పత్రిక అని అభినందించారు. విలేఖరులు రేయింబగలు తేడా లేకుండా నిరంతరం కష్టపడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారని అన్నారు. వాస్తవిక కథనాలను ప్రచురిస్తుందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులు, అక్కడ వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి కథనాలుగా ప్రచురించడంతో ఆయా గ్రామాల సమస్యలు అధికారుల దృష్టికి చేరుతున్నాయని అన్నారు. సమాజంలో పత్రికా రంగానికి ఎంతో విలువ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భానుమతి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు సాక రామకృష్ణ, మారపాక రమేష్ కుమార్, రాజమల్లు, సునీల్, యుగంధర్, వార్తా విలేఖరులు శంకర్, శేఖర్, శంకర్‌లు పాల్గొన్నారు.



## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

**- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలపై ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు భద్రత నియామాలు పాటించకపోవడం, ర్యాష్ డ్రైవింగ్, బైక్‌పై వెళ్లే వారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. వాహనదారులు అందరూ ఖచ్చితంగా భద్రత నియమాలు పాటించాలని, ప్రాణం ఎంతో విలువైందని, అందరూ ఇది గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాయడం అభినందనీయం

**- వార్తాపత్రికను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ**

**- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్పీ రోహిత్ రాజు**

*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*



నిజాలను నిర్భయంగా రాయడంలో వార్తాపత్రిక ముందంజలో ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదగా సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాభిప్రాయాన్ని గ్రహించడంలో వార్తాపత్రిక చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చే విధంగా తద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా వార్తాపత్రిక కృషి అభినందనీయమని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న ఈ పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. మనుగడ హక్కుల పై అవగాహన పెంచి చైతన్య దీప్తిగా నిలుస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీహెచ్ ప్రతాప్, శేఖర్, శంకర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు వారధి.. వార్తా పత్రిక

**- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ**

*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై మంచిమంచి కథనాలు ప్రచురిస్తూ వార్తా దినపత్రికి అందరి మన్ననలు అందుకుంటోందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, శేఖర్, శంకర్, వలీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులపై చర్యలు తప్పవు

**- చైనా మాంజాతో మైనర్లు పతంగులు ఎదురవేస్తే తల్లిదండ్రులపై చర్యలు**

**- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*



నిషేదించిన చైనా మాంజాతో మైనర్ పిల్లలు పతంగులు ఎగురవేస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని, అదే విధంగా పెద్దలు ఎవరైనా ఎగురవేస్తే వారిపైన కూడా చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదేశించారు. ప్రభుత్వం నిషేదించిన చైనా మాంజా దారాలతో పక్షులు, మనుషులకు కూడా ఎంతో ప్రమాదం పొంచి ఉందని, ఇటీవల కొత్తగూడెంలో ఓ వ్యక్తి బైక్‌పై వెళ్తుంటే చైనా మాంజా దారంతో మెడ కోసుకుపోయి పరిస్థితి విషమంగా మారిందని అన్నారు. చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే విధంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చైనా మాంజా దారంతో పతంగులు ఎగురవేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణంలో నిషేధిత చైనా మాంజాలు విక్రయించకుండా చర్యలు తీసుకుంటున్నామని, అన్ని షాపుల్లో తనిఖీలు చేపడుతున్నామన్నారు. చైనా మాంజ వాడకమనేది ప్రజల ప్రాణాలకు, వాహన దారులకు, పక్షి జాతికి ప్రమాదకరమని, ప్రభుత్వం వారిచే నిషేదింపబడిన చైనా మాంజాల అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

**- పాల్గొన్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆవిష్కరించారు. ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రోడ్డుపైన డ్రైవర్లు పాటించాల్సిన నిబంధనలు అన్ని ఈ కరపత్రంలో పొందుపర్చారన్నారు. రహదారి కూడలి లేదా పాదచారులు రోడ్డు దాటే ప్రదేశంలోనూ లేదా రోడ్డు మలుపులోనూ డ్రైవర్లు వాహన వేగాన్ని తగ్గించుకోవాలని, ఇతర ప్రమాదం కలగదని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే రోడ్డు కూడలిలోకి ప్రవేశించడం కానీ మలుపు తిరగడం కానీ చేయాలని అన్నారు. వేరొక వాహనం తన వాహనాన్ని దాటి వెళ్లేటప్పుడు తన వాహనాన్ని వేగం పెంచడం ద్వారా కానీ లేదా ఇతర పద్ధతుల వల్ల కానీ ఓవర్‌టేక్ చేయడం, అడ్డంకి కలిగించరాదని అన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరించే వ్యవస్థ లేని కూడలిలో వాహనం డ్రైవర్ తన వాహనాన్ని వెళ్లాల్సిన మెయిన్‌రోడ్డులోని అయినా, మెయిన్ రోడ్‌లో వెళ్లే వాహనాలకు ముందుగా దారి వదలాలని, మిగిలిన సందర్భంలో డ్రైవర్ తన కుడివైపు నుంచి కూడలికి వచ్చే వాహనాలకు దారి వదలాలని అన్నారు. ఇలా అన్ని రకాల జాగ్రత్తలు తప్పక పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు.

# కోడి కత్తులు తయారు చేసి విక్రయిస్తున్న వారిపై బైండోవర్ కేసులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన కారం చలపతి, కారం కన్నప్పరాజు అనే ఇద్దరు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు బైండోవర్ కేసు నమోదు చేసి తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం హాజరుపరిచారు. పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు వారి ఇంటి వద్ద కోడి పందాల ఆటకు వినియోగించే కోడి కత్తులు తయారు చేస్తున్నారని సమాచారంతో దుమ్ముగూడెం పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కొలిమి పనులు చేస్తూ వ్యవసాయ పనుల్లో వినియోగించే గొడ్డలి, కొడవళ్ళు తయారు చేస్తూ వాటిలో భాగంగా కోడి పందాల ఆటల నిర్వాహకుల వద్ద నుంచి వచ్చిన డిమాండ్ ప్రకారం కోడి కత్తులను తయారు చేస్తున్నారని, వారి వద్ద 15 కోడి కత్తులను స్వాధీనం చేసుకుని ఇద్దరిని దుమ్ముగూడెం తహసిల్దార్ ముందు పోలీసులు హాజరు పరిచారు. సంవత్సరం కాలానికి రూ.లక్ష మొత్తాన్ని బైండోవర్‌ను పోలీసులు చేయించారు.

**-అసాంఘిక కార్యకలాపాలు చేస్తే చట్టపరమైన చర్యలు**

**-సీఐ అశోక్‌బాబు హెచ్చరిక**

ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం బీ.అశోక్‌బాబు హెచ్చరించారు. కొంతమంది అసాంఘిక కార్యకలాపాల శక్తులు, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని సరిహద్దు ప్రాంతాల్లో కోడిపందాలు ఆటను నిర్వహిస్తూ ఆదివాసీ ప్రజలను ఆర్థికంగా నష్టపరుస్తున్నారని, కోడి పందాలు, పేకాట, ఇతర జూదం వంటి కార్యకలాపాలు ఎవరైనా నిర్వహించినా, సహకరించినా, పాల్గొన్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వారం రోజుల క్రితం ఇదే సరిహద్దు ప్రాంతంలో కోడి పందాలు ఆడుతున్న 25 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 15 ద్విచక్ర వాహనాలను, రూ.11,110 స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

# మాదకద్రవ్యాలసరఫరా సమూలంగా నియంత్రించాలి

**సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో అవగాహన**

**రోడ్డు ప్రమాదాల పటిష్టతకు కార్యచరణ**

**విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల కార్యక్రమాలు**

**వీడియో కాన్ఫరెన్స్లో అడిషనల్ డీసీపీలు**




*క్రైమ్ ఖమ్మం జనవరి 6 (ప్రభాతవార్త :*

జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల సరఫరా వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో సమీక్షించారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల పరిరక్షణకు కార్యక్రమం రూపొందించాలని సూచించారు విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ర్యాలీలు సదస్సులు నిర్వహించి మానక ద్రవ్యాల వినియోగం వల్ల సంభవించు అనర్థాలపై ప్రజలను చైతన్య పరచాలన్నారు కట్టుదిట్టమైన నిఘాతోపాటు అడ్డుకట్ట వేసేందుకు సమూలంగా కూకట్వేళ్లతో నిర్మూలించాలన్నారు సైబర్ నేరాలపై వారి బారిన పడ్డ వారిని గుర్తించి 1930 సైబర్ క్రైమ్ కు నేరుగా ఫిర్యాదు చేస్తే డబ్బు వెనక్కి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి నేరగాళ్ల వినియోగించిన బ్యాంకు ఖాతాల గుర్తించి వాటిలో లావాదేవీలను నిలుపు వీలవుతుందన్నారు ఒకవేళ బ్యాంకు ఖాతాలో నుంచి మరో ఖాతాకు జరిగే లావాదేవేలను బ్యాంకులుఆమోదించడానికి గంట వ్యవధి ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్ల డబ్బు మళ్లించడం వాటిని నగదుగా మార్చుకున్న తిరిగి రాబట్టడానికి తొలి గంటలో ఫిర్యాదు చేయడం ఉత్తమ మార్గం అని పేర్కొన్నారు సైబర్ నేరాల్లో ఎక్కువ ఓటిపి సంబంధించినవి తప్పుడు సమాచారం మోసపూరిత వాగ్దానాలతో జరిగే లావాదేవీలు ఎక్కువగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాల ఆవశ్యకతను వివరించారు రోడ్డు ప్రమాదాలు అరికట్టి దిశగా ఇంటి గ్రేటర్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ ఫైరాయిడ్ కారణాలు తెలుసుకొని నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు జిల్లావ్యాప్తంగా రాష్ట్ర గ్రామీణ జాతీయ రహదారులు జరుగుతున్న ప్రమాదాలను విశ్లేషించి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలి అన్నారు ఇప్పటికే జిల్లాలో గుర్తించిన 68 బ్లాక్ స్పాట్లను ఆయా శాఖల వారీగా బ్లాక్ స్పాట్ లో ప్యారికేడింగ్ స్టాపర్స్ సిగ్నల్ లైట్స్ బ్రేకింగ్ లైట్స్ ఏర్పాటు చేయడం తద్వారా వేద నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు జాతీయ రాష్ట్ర ఇతర ప్రధాన రహదారులతో పాటు వివిధ గ్రామాలు ప్రాంతాల నుంచి అనుసంధానం చేసిన రోడ్లపై అవసరమైన చోట్ల వేగ నియంత్రకలు అవసరమన్నారు దీనివల్ల వాహన చోదకుడు వేదన తగ్గించి చుట్టుపక్కల వాహనాలు గమనించి ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు ప్రధాన రహదారులపై హెచ్చరిక బోర్డులు సైన్ బోర్డులు దారి మళ్లింపులు తెలిపే సూచిక బోర్డులు ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించడం కార్లలో సీడ్ బెల్టు ఇతర మోటార్ వాహన చట్టంలోని నిబంధన అమలు చేయడం వాటిని పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని సూచనలు చేశారు ఈ శ్రీనివాసులు నర్సింగో వెంకటేష్ ఐపిఎస్ రుత్విక్ తదితరులు పాల్గొన్నారు




## వార్త జాతీయ దినపత్రిక ఒక బ్రాండ్

**బాలాజీ రియల్ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి**

*రఘునాథపాలెం జనవరి 6 ప్రభాత వార్త*



నిజాలను నిర్భయంగా రాసే జాతీయ దినపత్రిక వార్తాపత్రిక అని బాలాజీ రియల్ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి అన్నారు. బాలాజీ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో సోమవారం వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్ ను వత్సవాయి రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ. వార్త జాతీయ దినపత్రిక ఒక బ్రాండ్ అని, దానికి ప్రచారం అక్కరలేదని,వార్త జాతీయ దినపత్రిక తినదని అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. నిజాల నిర్భయంగా రాసేపత్రిక వార్తాపత్రిక అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కష్టమర్లకు,వార్త జాతీయ దినపత్రిక పాఠకులకు 2025 సంవత్సరములో అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించారు.

## ప్రియదర్శిని లో ప్రాంగణ నియామకాలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి జనవరి6, ప్రభాత వార్త:*



ప్రియదర్శిని సాంకేతిక మహిళల కళాశాలలో డ్రీండేవ్ టెక్నాలజీస్ వారిచే సోమవారం ప్రాంగణ నియామకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శ్రీ భవాని మాట్లాడుతూ సంస్థ స్థాపించడం ముఖ్య ఉద్దేశం సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఎదగడమే అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలకు మా కళాశాలను ఎన్నుకున్నందుకు సంస్థ ప్రతినిధులను అభినందించారు, ప్రాంగణ నియామకాల ద్వారా విద్యార్థులు గ్రాడ్యుయేట్ కావడానికి ముందు భావి యజమానులతో సంభాషించడానికి, వారి సామర్థ్యాలను ప్రదర్శించటానికి ఉద్యోగ ఆఫర్లను పొందడానికి అవకాశం లభిస్తుందని, ఈ ఇంటర్వ్యూలు వ్యాపార ప్రపంచానికి, విద్యా ప్రపంచానికి మధ్య వారధిగా పని చేస్తాయని, ఎంపికైన విద్యార్థులకు రెండు పాయింట్ నాలుగు లక్షల వార్షిక వేతనం ఉంటుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్.. మాట్లాడుతూ మొత్తం 9 (బీటెక్ 8; ఎంబీఏ 1)మంది ఎన్నికయ్యారని, మొత్తం 146 మంది విద్యార్థినులు పాల్గొనగా మొదటి రౌండ్ 51 మంది ఎన్నికయ్యారని, రెండో రౌండ్ లో 24మంది , ఫైనల్ రౌండ్ 9మంది నియమితులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## వికాస్ విద్యార్థులకు బంగారు పతకాలు

**మా విద్యార్థులు బంగారు కొండలు**

**కరస్పాండెంట్ లావణ్య**

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 6, ప్రభాత వార్త :*




నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో వికాస్ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. స్టార్ డ్రాగన్ క్లబ్ వారు " ఖమ్మం " లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలో తమ విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించిన పట్ల పాఠశాల కరస్పాండెంట్ వై. లావణ్య అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు బంగారు కొండలని, నేషనల్ స్థాయి పోటీలలో తమ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించటం అభినందనీయమని, విద్యా లోనే కాకుండా పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 5న జరిగిన కరాటే పోటీలలో అండర్ 14 బాలుర, బాలికల విభాగాలలో తమ విద్యార్థులు టి . రిషిక్ శ్రీహన్, న్. నాగ శ్రీనిజ, ఎస్ . మోక్ష శ్రీ పాల్గొని బంగారు పతకాలు సాధించారని తెలిపారు.జాతీయ స్థాయిలో అనేక మందిలో పోటీపడి పతకాలు సాధించిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ వై . లావణ్య అభినందించారు.

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేయర్, అసిస్టెంట్ కమిషనర్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 6 ప్రభాత వార్త*



వార్త జాతీయ దినపత్రిక 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఖమ్మం నగర మేయర్ నీరజ, అసిస్టెంట్ కమిషనర్ మమ్మద్ షఫీ ఉల్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వార్తల రూపంలో ప్రచురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యల పుష్కర దిశగా అనునిత్యం పనిచేస్తు ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ మమ్మద్ షఫీ ఉల్లా, ఇంజనీరింగ్ ఈఈ కృష్ణా లాల్, ఆరో జి శ్రీనివాస్, మున్సిపల్ కార్పొరేషన్ ఏసిపి వసుంధర, కార్పొరేటర్లు పాలెపు విజయ వెంకటరమణ, నిరంజన్, ఆళ్ల నిరీష అంజిరెడ్డి, చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు మున్సిపల్ అన్ని శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ను ఆవిష్కరించిన తాసిల్దార్, ఎండిఓ

*రఘునాథపాలెం జనవరి 6 ప్రభాత వార్త*



వార్త జాతీయ దినపత్రిక 2025 సంవత్సరనూతన క్యాలెండర్ ను సోమవారం రఘునాథపాలెం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రూథర్ విల్సన్, ఎండిఓ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకి సాగాలని వారు అన్నారు సమాజంలో నిజాలను నిర్భయంగా వార్తలు ప్రచురించే పత్రిక వార్త పత్రిక అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.మండలంలో వార్తాపత్రిక ఒక బ్రాండ్ ఉందని, పత్రికకు పబ్లిక్ సిటీ అవసరం లేదు వార్త ఒక బ్రాండ్ అంటూ చెప్పుకొచ్చారు ఈ సందర్భంగా వార్త కుటుంబ సభ్యులందరకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పువ్వాడ నగర్ గ్లి ఉప సర్పంచ్ సిద్దయ్య, మాధవరావు తో పాటు మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## వాస్తవాలను నిర్భయంగా రాసే దినపత్రిక వార్త

**వార్త పత్రికా నూతన క్యాలెండర్ ను**

**ఆవిష్కరించిన సిఐ ఉస్మాన్ షరీఫ్**

*రఘునాథపాలెం జనవరి 6 ప్రభాత వార్త*



వార్త జాతీయ దినపత్రిక 2025 సంవత్స రనూతన క్యాలెండర్ నుసోమవారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లో సీఐ మమ్మద్ ఉస్మాన్ షరీఫ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోనికి తీసుకువచ్చేదే వార్త దినపత్రిక అని, వార్తాపత్రికకు ఒక బ్రాండ్ ఉందని సిఐ సిఐ పేర్కొన్నారు. వార్త దినపత్రిక అభివృద్ధి చెందాలని సీఐ ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణలో సిఐతోపాటు రఘునాథ పాలెం ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్టీయూసీ, మిత్రపక్షాలకే మా మద్దతు

*సారపాక, ప్రభాతవార్త :*




రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికలలో టీఎన్టీయూసీ, మిత్రపక్షాలకే మా మద్దతును ప్రకటిస్తున్నామని ఐటీసీ పీఎస్పీడీకు చెందిన వీ.ఆర్.పురం కార్మికులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సకాలంలో మంచి వేతన ఒప్పందం చేసి, ఒప్పందంలో రాసిన ప్రతి అంశాలను, హామీలను అమలు చేస్తూ సమర్థవంతంగా ముందుకు వెళ్తున్న టీఎన్టీయూసీ మా మద్దతును ప్రకటిస్తున్నామని వెల్లడించారు. మద్దతు ప్రకటించిన వారిలో బీ.సుధాకర్, బీ.సాయిబాబు, కే.రవికాంత్, కే.అప్పాజీ, కే.నరేష్, బీ.ఎన్.సతీష్, సాయి (ఎస్ఆర్పీ), బీ.రాజేంద్రప్రసాద్, జే.సురేష్, కే.రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.




# రైతు భరోసా అమలుచేయాలని బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

**- అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :*

ఎన్నికల్లో హామీఇచ్చిన విధంగా ప్రతిసంవత్సరం రైతుభరోసాను రూ.15వేలు బేషరతుగా అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు మణుగూరు పట్టణంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాలమేరకు మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై



బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అడ్డగోలుగా బోగస్ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం హామీలు అమలుచేయడం చేతకాక కాలయాపన చేస్తుందన్నారు. ఇకనైనా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలుచేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా పాలన సాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌పార్టీ రాస్తారోకో వలన రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు పట్టణ కన్వీనర్ నూకారపు రమేష్, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, అక్కి నర్సింహారావు, జావిద్‌పాషా, ప్రభుదాస్, ఏనిక ప్రసాద్, మడి వీరన్న, ఉప్పుతల నాగేశ్వరరావు, ప్రసాద్, కట్ట రాజ్‌కుమార్, రామారావు, బర్ల సురేష్, లేళ్ల కృష్ణ, టీఆర్ఎస్వీ నాయకులు రాహుల్‌గౌడ్, మహిళా నాయకులు మునుకోటి ప్రమీల, ధరావత్ రమా, సుహాసిని, జ్యోతి, జ్యోత్స్న, సుప్రియ, సుజాత, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

**- పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :*



సంక్షేమ విభాగంలో విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో పర్సనల్ డిపార్ట్‌మెంట్ విభాగంలోని సంక్షేమ అధికారులు, పీవోఏలు, మినిస్ట్రీయల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2020, 2021, 2023, 2024 సంవత్సరాలలో గైర్హాజరు కార్మికుల ఎంక్వైరీ, ఇతర కారణాల వల్ల చార్జిషీట్లు పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ స్టేటస్‌ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మణుగూరు ఏరియాలోని పీకేఓసీ, కేపీయూజీ, ఎంఎన్‌జీ ఓసీ, కేసీహెచ్‌పీ, ఏరియావర్క్‌షాప్, ఏరియా ఆస్పత్రి, ఇతర విభాగాలలో కారుణ్య నియామకాలు, ఉద్యోగుల పదవీవిరమణ, సెటిల్‌మెంట్లు, కోర్టు కేసుల పురోగతి, క్వార్టర్ల కేటాయింపు, క్యాడర్‌స్కీమ్ ప్రమోషన్లు, మాజీ ఉద్యోగుల సీపీఆర్ఎంఎస్ లపై అధికారుల పనితీరుపై వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు డీవై పీఎం అవినాష్, సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఓంకార్ బాపు, డి.నరేష్, మేనేజ్మెంటు ట్రైనీ(పర్సనల్) సాయి శ్వేత, ఎస్.చంద్రకిరణ్, అరుణ్‌తేజ, వంశీకృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ పి.లక్ష్మణ్‌రావు, మధు, రాంచందర్, ఎం.నరసింహారావు, ఓసీ-4 పీఏ ఎండీ షాబుద్దీన్, అన్ని విభాగాల మినిస్ట్రీయల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- మణుగూరు ప్రభుత్వ అధికారుల సమీక్షా సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :*

అన్నిశాఖల ప్రభుత్వ అధికారులు కలిసి ఒకరికొకరు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్నిశాఖల ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, చెరువులను కాపాడాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేందుకు రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి కాంగ్రెస్‌ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఇండ్లు లేని పేదవారికి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని, ఏసమస్య వచ్చినా అండగా ఉంటానని తోగ్గూడెం ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

**- బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :*



బీఆర్ఎస్‌పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం దమ్మక్కపేట గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతిఒక్కరు శక్తివంచనలేకుండా కృషిచేయాలన్నారు. బోగస్ హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, 420 హామీలు, 6 గ్యారెంటీలలో ఒక్కటి కూడా కాంగ్రెస్‌ప్రభుత్వం సక్రమంగా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ పుట్టా లక్ష్మణ్, కోకన్వీనర్ నూకారపు రమేష్, ఎడ్ల శ్రీనివాస్, అక్కి నర్సింహారావు, ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, మడి స్వరూప, బత్తుల విజయ్, సత్యనారాయణ, పెనుగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**- బీఆర్ఎస్‌పార్టీ దమ్మక్కపేట గ్రామకమిటీ**

బీఆర్ఎస్‌పార్టీ దమ్మక్కపేట గ్రామకమిటీ అధ్యక్షులుగా దరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బత్తుల విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కాటబోయిన శ్రీను, ఇందారపు లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా పెనుగొండ శ్రీను, మునిగెల సురేష్, కోశాధికారిగా మునిగెల లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులుగా కంపెల రవి, గుంటుపల్లి శివ, ఇంజమూరి సతీష్, దోమగంటి సతీష్, గుంటక మమత, కాటబోయిన శ్రీవాణి, గుండారపు కోటేష్, కొమరం అనూషలను ఎన్నుకున్నారు.

## మణుగూరు ఏరియా దుర్గా ఓబీ కంపెనీలో జరిగిన ప్రమాదంపై విచారణ జరపాలి

**- సింగరేణి ఉన్నతాధికారులకు సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4లో దుర్గా ఆఫ్లోడింగ్ ప్రైవేటు కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రైవేటు కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని, ప్రమాద బాధితునికి న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు సోమవారం సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ, డైరెక్టర్(పా), జీఎం(సేఫ్టీ), డిప్యూటీ డైరెక్టర్(మైన్ సేఫ్టీ), డీజీఎం(సేఫ్టీ) అధికారులకు మెయిల్‌ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పీకేఓసీ-4 ప్రమాద బాధితునికి న్యాయం చేయాలి

**- ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4గని దుర్గ ప్రైవేటు ఓబీ కంపెనీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తూ రెండు కాళ్లు విరిగి గాయపడిన బాధితునికి న్యాయం చేయాలని ఏరియా ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. దుర్గ ప్రైవేటు ఓబీ కంపెనీ ప్రమాదంలో గాయపడిన రెండు కాళ్లు విరిగిన కార్మికున్ని దొంగచాటుగా భద్రాచలం ప్రైవేటు ఆస్పత్రికి తరలించడాన్ని ఆయన తప్పుబట్టారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రమాదంలో గాయపడిన కార్మికునికి న్యాయంచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదం జరిగినవెంటనే సింగరేణి అధికారులకు సమాచారం ఇవ్వకుండా గాయపడిన కార్మికున్ని భద్రాచలం ప్రైవేటు ఆస్పత్రికి తరలించిన దుర్గ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌టీయూసీ బ్రాంచి కార్యదర్శి గట్టయ్యయాదవ్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌కి సన్మానం

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 06:*



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒరుగంటి వీరయ్య భవనంలో యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన గొల్లపల్లి నరేష్ కుమార్ కి మాల జన సమితి ఆధ్వర్యంలో నరేష్ కుమార్ కి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాల జన సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ చెట్టి సురేష్ మాట్లాడుతూ అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నత పదవులు అధిరోహించాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ సముచిత స్థానం కనిపిస్తున్నందుకు సంతోషంగా ఉందని మాల జన సమితి ఆధ్వర్యంలో సత్కరించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల జన సమితి మండల యూత్ ప్రెసిడెంట్ ధ్రువ కుమార్, యువజన నాయకులు మనోజ్ కుమార్, విశ్వజ్యోతి జిల్లా బ్యూరో గొల్లపల్లి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో సంతాప సభ..

..టేకులపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల మృతి చెందిన ఇల్లందు సిపిఐ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి బ్రహ్మంగారి సంతాప సభ టేకులపల్లి లో నిర్వహించినట్లు సోమవారం సిపిఐ నాయకులు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఏపూరి బ్రహ్మం విద్యార్థి, యువజన, భారత కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, పార్టీ ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుడిగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడుగా, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, పార్టీకి, ప్రజా సంఘానికి బలోపేతం ఎంతో చేశారని తెలిపారు. టేకులపల్లి మండల కమ్యూనిస్టు పార్టీ సమితి తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల నాయకులు గూగులోత్ రామ్ చందర్, గూగులోత్ శ్రీను,. అయిత శ్రీరాములు, గూగులోత్ హచ్చు, గూగులోత్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఏడిఏ

టేకులపల్లి, ప్రభాతవార్త:



టేకులపల్లిమండలంలోని దాసు తండా గ్రామంలోని రైతుల యొక్క మొక్క జొన్న వ్యవసాయ క్షేత్రాన్ని ఇల్లందు ఏడిఏ జి లాల్ చంద్ పరిశీలించినట్లు సోమవారము తెలిపారు. మొక్కజొన్న పంట లో కత్తెర పురుగు ,ఉత్పత్తి ఎక్కువగా కనిపించడం జరిగిందని, దీనికి గాను ఇమా మోక్తిన్ మోక్టిన్, బెంబోయేట్ 5,ఎస్ జి ప్రోక్లైమ్ 90 గ్రాములు ఎకరానికి పిచికారి, చేయాలని లేదా ఇసుక స్నున్న, సుదులలో పోయాలని తెలిపారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లోని మిర్చి తోటను పరిశీలించి మిరప పంటల నల్లి, తామర పురుగు, ఉధృతి ఉన్నందున ఏర్చి పంట లో ఎకరానికి 15 నుండి 20 బ్లూ (నీలరంగు) ,జిగురు, అట్టలు చేనులో అమర్చాలని, లేదా స్పైనోసాడ్ 45 . 3 ఎస్సీ టీసర్, స్పైనో స్టార్ మందును, 70లి (ఎకరానికి పిచికారి చేయాలి, లేదా ఫుపోనిల్ రీసెంట్ మందును 30 400 లి ఒక ఎకరానికి పిచికారి చేయాలని, రైతులు ముందు గానే పైముడత క్రింది ముడత ఆశించకుండా పసుపు, నీలం రంగు అట్టులు అమర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ లాల్ చంద్, ఏవో అన్నపూర్ణ, ఏ ఈ ఓ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## ఏరియా జిఎం ను కలిసిన సీఎం పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్

ఇల్లెందు అర్బన్ జనవరి6( ప్రభాతవార్త )

జిఎం కార్యాలయంలో సోమవారం ఏరియా జి.యం కృష్ణయ్యను సి



ఎం పి ఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత పదోన్నతి పై అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పీ చిరంజీవి కి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సమావేశంలో భాగంగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సిఎంపిఎఫ్ రికవరీ కు సంబంధించిన 2023 2024 సంవత్సరాల వీవీ స్టేట్మెంట్ సబ్మిషన్ పై ఇరువురు చర్చించారు అదేవిధంగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ త్వరితగతిన సెటిల్ అయ్యే విధంగా చూడాలని సీఎం పిఎఫ్ కమిషనర్ ని కోరారు. తదుపరి ఎన్ సి డబ్ల్యూ ఏ ఎక్స ఐ రివైజ్డ్ బేసిక్స్ తో సమర్పించిన పెన్షన్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ కాపీస్ ఏరియా జిఎంకి అసిస్టెంట్ కమిషనర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం పిఎఫ్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



చిన్ననాటి స్నేహితుడు అకాల మరణంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తోటి మిత్రులందరు కలిసి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి సోమవారం అందించారు. పట్టణంలోని స్టేషన్ బస్తీకి చెందిన యుద్ధమూరీ వెంకటేశ్వర్లు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఈ మధ్యకాలంలో మరణించాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు ఆ కుటుంబాన్ని పరామర్శించి 20వేల ఫిక్స్డ్ బాండ్ ను స్నేహితుని కూతురుకి అందించారు. బాల్య మిత్రులు మరి కొంతమందికి అనారోగ్య సమస్యలు ఉన్నాయని తెలుసుకొని వారికి కూడా ఆర్థిక సాయం అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఇంకా ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే తమను సంప్రదిస్తే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పోరండ్ల సునీల్, ముద్దుల సునీల్, పి. నారాయణ, కిషన్, కుమారస్వామి, అశోక్, జానీ పాషా, కవిత, సరిత తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సిఐ సత్యనారాయ ణ



ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సీఐ బత్తుల సత్యనారాయణ సూచించారు. ఈనెల 1 నుండి 31 వరకు జరుగుతున్న జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని గోవింద్ సెంటర్లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు అతివేగంగా, ఇష్టానుసారం వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా వ్యక్తిగతంగా మీకు, ఎదురుగా వస్తున్న వారికి ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుంటే తగు చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పకుండా హెల్మెట్ ధరించాలి: సిఐ రవీందర్



ఇల్లందు అర్బన్ ,డిసెంబర్ 6,

తర్వాత వార్త: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలని గుండాల మండల సిఐ లోగిడి రవీందర్ తెలిపారు. జాతీయ భద్రత వారోత్సవాలు భాగంగా సోమవారం ఇల్లందు మండలంలోని మర్రిగూడెం వద్ద ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం తాగడం అతివేగంగా వాహనాలు నడపడం మూలంగానే ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనదారులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొమరారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలి



ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

సివిల్ సప్లై జిసిసి లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని ఐ ఎఫ్ టి యు నాయకులు కొక్కు సారంగపాణి, ఎం డి. రాసుద్దీన్, తోడేటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జిసిసి గోడౌన్ వద్ద గత కొంతకాలంగా సమ్మె చేస్తున్న హమాలి కార్మికులకు సోమవారం మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. నిత్యం బరువులు మోసే కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. దీనికి తోడు వేతనాలు పెంచకపోవడంతో హమాలి కుటుంబాలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెరిగిన వేతనాలను చెల్లించాలని లేనిపక్షంలో కార్మికులు కొనసాగిస్తున్న సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, సింగారపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నిరసన



ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

రైతులకు వెంటనే 15 వేల రూపాయల రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ వ్యవస్థాపక నాయకులు దిండిగల రాజేందర్ మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు 15,000 రూపాయల రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 12 వేల రూపాయలకు తగ్గించడం మోసపూరితమన్నారు. ఇప్పటికే రైతుబంధు ఇవ్వకుండా గత ఏడాది ప్రభుత్వం ఎగ్గొట్టిందన్నారు. 15,000 రూపాయలు ఇస్తూ గత సంవత్సరం ఎగ్గొట్టిన డబ్బులు కూడా కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. ఎన్నికలకు ముందు ప్రచారంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవిలాల్, సిలివేరి సత్యనారాయణ, ఎస్. రంగనాథ్, భావ్ సింగ్, కిష్టయ్య, అబ్దుల్ నబి, జబ్బర్, గిన్నారపు రాజేష్, హరికృష్ణ, ఎస్ కె. చాంద్, పోశం, ఘాజి, తదితరులు ఉన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు..

ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బత్తుల సత్యనారాయణ సోమవారం హెచ్చరించారు. జూదం ఆడిన, జూదం నడిపించిన, కోడిపందాలు, పేకాట ఆడిన, ఆడిపించిన, ప్రోత్సహించడంలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# డిమాండ్ డే ను విజయవంతం చేయండి

దమ్మపేట జనవరి 6 ప్రభాతవార్త

ఈనెల 9వ తేదీన డిమాండ్ల సాధనకై జిల్లా కలెక్టరేట్ కార్యాలయ వద్ద చేపట్టిన డిమాండ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎప్పుడు ఇచ్చారు సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అఖిల భారత ఐక్య రైతు సంఘం కమిటీ పిలుపులో భాగంగా దమ్మపేట మండల కేంద్రంలో అఖిలభారత ఐక్య మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు రైతాంగ సమస్య,లా పై డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు . అనంతరం నాయకులు కల్లూరి కిషోర్ అమర్లపూడి రాములు మాట్లాడుతూ కార్యక్రమంలో .. దేశం మొత్తం దారిద్రం,పేదరికంతో విలవిల లాడుతున్నది ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన రైతుల పరిస్థితి దీనంగా మారిందని వారంతా గ్రామాల్లో



జీవిస్తున్నారు 45 శాతం గ్రామీణ ప్రజలు 56 మహిళలకు రెండు పూటలా దీనికి భద్రత లేదు వ్యవసాయ రంగంలో సంక్షోభం వలన చాలామంది ఉపాధి కోల్పోయి యువకులు పల్లెలు వదిలి పట్టణాలకు బతుకుదెరువుకై వలస వెళ్తున్నారు 4 లక్షల మంది వ్యవసాయ చేసే రైతులు నష్టపోయి ఆత్మహత్యలకు చేరుకున్నారు గ్రామీణ పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఇంకా 16 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయకుండా పూర్తిస్థాయిలో అమలు అయినట్లుగా ప్రకటించటం సరైనది కాదు అని అన్నారు లక్షలకు దాటి కూడా రెండు లక్షల వరకు మాఫీ చేస్తామన్న హామీ నెరవేరకుండానే నాడు అందరికీ రుణమాఫీ చేశామని ఇప్పటికీ రెండు గంటలకు ఇవ్వలేదు తిరిగి సంక్రాంతి నుండి ఇస్తామని అంటున్నారు దరఖాస్తుల పేరా రైతులను అయోమయానికి గురి చేయకుండా ఎలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే అమలుకు పూలుకోవాలని అదేవిధంగా,2006 అటవీ హక్కుల చట్టంను సమగ్రంగా అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కుంజ కాంతారావు, పండూరి వీరబాబు, పూకే అప్పారావు, తాటి సత్యం, తామ రాముడు, సోయం నాగేశ్వరావు, కుంజ లక్ష్ముడు, సోయం లక్ష్మయ్య, సోయం శ్రీను తదితరులు పాల్గొన్నారు




## మోడల్ అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ





దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 6 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన దమ్మపేట వన్ సెంటర్ లో "మోడల్" అంగన్వాడి కేంద్రానికి సోమవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భూమి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ నీతి అయోగ్ పథకం క్రింద రెండు మోడల్ అంగన్వాడి కేంద్రాలు మంజూరైనట్లు తెలిపారు. కేరళ రాష్ట్రంలో ఈ తరహా అంగన్వాడి కేంద్రాలు చాలా మంచిగా కొనసాగుతున్నాయని, ఈ కేంద్రాలు పాఠశాల ఆవరణలోనే నిర్మించడం మూలంగా వీటికి మంచి ఆదరణ ఆరాష్ట్రంలో నెల కొని ఉందని ఆయన అన్నారు. అదే తరహాలో దమ్మపేట మండలంలో దమ్మ పేట వన్ సెంటర్ అర్బన్ కాలనీ పాఠశాల ఆవరణలో మరియు రెండోది నాగుపల్లి పాఠశాల ఆవరణలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.ఈ తరహా అంగన్వాడి కేంద్రాలకు సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు భూమి పూజ నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మోడల్ కేంద్రా లను పాఠశాలకు అనుసంధానంగా నిర్మించటం మూలంగా వీటిలో మూడవ తరగతి పిల్లల వరకు చదువు చెప్పాల్సి ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కేరళ రాష్ట్రంలో నిర్మితమైన ఈ మోడల్ బిల్డింగ్ నిర్మాణం కు రూ :15 లక్షలు మంజూరైనట్లు ఆయన చెప్పారు. ఈ బిల్డింగ్ నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేయాల్సిందిగా సంబంధిత కాంట్రాక్టర్ మురళిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ ఎంపీడీవో రవీందర్ రెడ్డి పంచాయతీరాజ్ డిఇ శ్రీధర్ దం పేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని హేమ సత్య శ్రీ సూపర్వైజర్ సాలమ్మ కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు చిన్న శెట్టి యుగేందర్, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, చామర్తి గోపి శాస్త్రి, దేవయ్య, అంగన్వాడి టీచర్ చక్రపు సుమతి,తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

అశ్వారావుపేట రూరల్, జనవరి 6 ప్రభాత వార్త

సంక్రాంతి , ఇతర రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు అని అశ్వారావుపేట పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎస్సై యయాతి రాజు ఓ ప్రకటనలో మాట్లాడుతూ కోడిపందాలు, పేకాట నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని, జూదం ప్రజల జీవితాలను నాశనం చేస్తుంది అని అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఉపేక్షించమన్నారు. కోడి పందాలు, కోడి కత్తులుతయారీ దారులు పేకాట,నిర్వాహకుల పై బైండోవర్ కేసులు నమోదు చేసి , వారిపై గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని అన్నారు. కోడి పందాలు పేకాట పై పోలీసులకు సమాచ్చార ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## చదరంగంలో సత్తా చూపిన దమ్మపేట విద్యార్థిని

దమ్మపేట జనవరి 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని రంగువారి గూడెం గ్రామానికి చెంది నఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్న పల్లెల గాంధీ కుమార్తె చదరంగం పోటీల్లో సత్తా చాటింగు ఈనెల 5వ తేదీన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల వారు నిర్వహించిన చదరంగం పోటీల్లో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో పదిమంది విజేతగా ప్రకటించగా అందులో ప్రథమ బహుమతి. రంగువారి గూడెం గ్రామానికి చెందిన పల్లెల జాహ్నవి అందుకున్నది. మండల విద్యార్థిని జాహ్నవిని. పలువురు మండల అధికారులు రాజకీయ నాయకులు ప్రశంసించినారు.

## రైతు ధర్నాకు విశేష స్పందన

పెనుబల్లి, జనవరి 06, ప్రభాతవార్త

రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎన్నికల వాగ్దానాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంలో విఫలం అయిన సందర్భంగా సోమవారం పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు ఆధ్వర్యంలో చేపట్టిన రైతు ధర్నా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా రూ. 15 వేలు, రూ. 2 లక్షల ఋణమాఫీ విషయాలలో విఫలం అయిందని, రైతు భరోసా నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయలేదని, అలాగే అర్హులైన రైతులకు రూ. 2 లక్షల ఋణమాఫీ చేయలేదని పేర్కొంటూ రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ మోస పూరిత వాగ్దానాలను ఎండగడుతూ స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, నాయకులు చెక్కిలాల లక్ష్మణరావు, కోటగిరి సుధాకర్‌బాబు, లక్కినేని వినీల్‌బాబు, మందడపు అశోక్, తాళ్ళూరి శేఖర్‌రావు, టివి. రామారావు, బాబు, కనగాల సురేష్‌బాబు, కాకా సీతారాములు, వంగ సురేష్, దొడ్డపనేని రవి, కొప్పుల గోవిందరావు, చలపతిరావు, చింతనిప్పు శ్రీనివాసరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన,



అశ్వారావుపేట మండలంలో మద్దికొండ, నారంవారిగూడెం అల్లిగూడెం, అశ్వారావుపేట గ్రామపంచాయతీలలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు నూతన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం ప్రారంభించారు.అల్లిగూడెం గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన మొడియం నరసింహులు కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మద్దికొండ, కొత్తనారంవారిగూడెం గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసారు.మొద్దులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పాఠశాల విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందించారు. గ్రామస్తులు గతంలో రచ్చబండ కార్యక్రమంలో కొత్తగా కరెంట్ లైన్ కావాలని ఎమ్మెల్యేకి తెలుపగా నిధులు మంజూరు చేశామన్నారు. వారం రోజుల్లో అవసరం అయిన చోట విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. పాతనారంవారిగూడెం గ్రామంలో శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనం పరిశీలించి త్వరలో నూతన భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి వసతులు పరిశీలించారు. అల్లిగూడెం గ్రామంలో కరెంట్ స్తంభాలు రోడ్డు మధ్యన ఉండటంతో వెంటనే పక్కకు మార్చి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ కృష్ణప్రసాద ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ కుమార్, ఆ లు కృష్ణ, పద్మావతి, పంచాయతీ సెక్రటరీలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్ , జేష్ఠ సత్యనారాయణ చౌదరి, మొగళ్లపు చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శ్రీ కారం చుట్టిన ఎంఎల్ఏ

దమ్మపేట రూరల్ ,జనవరి 6 ప్రభాతవార్త :



దమ్మపేట మండలంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు , సిసి రోడ్ల నిర్మాణాలకు పలు చోట్ల శంఖుస్థాపన లు చేశారు.మారప్పగూడెంలో 20 లక్షల తో నిర్మించిన పంచాయతీ భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో 15లక్షల తో నిర్మించే అంగన్ వాడి భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. తొట్టిపంపు లో 10 లక్షల తో ఏర్పాటు చేయబడిన సి.సి.రోడ్డు పనులను ప్రారంభించారు. నాగుపల్లిలో మరొక అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు కు 15 లక్షల వ్యయంతో మంజూరు చేసి పనులు వేగవంతంగా చేయాలని కోరారు.చివరిగా ఆర్లపెంట గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని 20లక్షల అంచనా తో నిర్మించగా ధానిని ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు త దితరులు పాల్గొన్నారు.

# వామ్మో వైరాలో...?

## మూతబడిన మీడియా సంస్థల పేరుతో తిరుగుతున్న నకిలీలు అర్హత లేకపోయినా మీడియా అంటూ పర్యటనలు రాత్రి పగలు కార్లలో తిరుగుతూ ప్రజలకు, అధికారులకు ఇబ్బందికరంగా మారిన నకిలీలు

*వైరా, జనవరి06,ప్రభాతవార్త:*

వైరాలో మీడియా ముసుగులు కొందరు ఎలాంటి సంస్థల్లో చానల్స్ లో పనిచేయకపోయినా మీడియా పేరుచెప్పుకొని ప్రజలను, అధికారులను హాస్పిటల్స్ నిర్వాహకులను ఇబ్బది పెడుతున్నారు. పలువురు తెలుపుతునాననరు. మూతబడ్డ చానల్స్ సంస్థల పేరుతో మూతబడ్డ పత్రికల పేరుతో పలానా రిపోర్టర్లు మనం అంటూ గురి చేస్తున్నారని, కార్లలో తిరుగుతూ వ్యాపార సంస్థల నిర్వాహకులను అధికారులను ఇబ్బందులకు సైతం కొందరు నకిలీలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన చెందుతునాననరు. నిజమైన జర్నలిస్టుల కంటే నకిలీల విలేకరుల హడావుడి ఎక్కువ అవుతుందని ఆరోపిస్తున్నారు. సమస్యలను వార్తల రూపంలో ప్రచురించి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్న పత్రికలు టివి చానల్‌లో పై ప్రజలకు ఎంతో నమ్మకాలు ఉన్నాయి. అలాంటి నమ్మకాలను పోగొట్టే విధంగా కొందరు అర్హత లేకపోయినా రాత్రిపూట సైతం కారులో తిరుగుతూ ఇబ్బందులు గురి చేయడంతో పాటు మీడియా ప్రతినిధులు అందరూ మా చేతిలోనే ఉన్నారు. మేమే చూసుకుంటామని ఎప్పడం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే వైరాలో కొంతమంది వైద్యులు వ్యాపార నిర్వాహకులు అధికారులను పదే పదే ఇబ్బందులు గురి చేయడం జరుగుతుంది. మీ పనిచేసే సంస్థ ఏమిటని అడిగితే రకరకాల ఐడి కార్డులను చూపించడం గట్టిగా ఎవరైనా వివరాలు అడిగితే అక్కడ నుండి పోవడం చేస్తున్నారు. ప్రజలు వాస్తవంగా మండలంలో పనిచేసే విలేకరులు ఎవరో వారి గురించి ఇప్పటికే తెలుసుకోవడం వలన నకిలీలతో ఇబ్బందిపడుతున్న విషయాలను తెలుపుతున్నారు. నకిలీల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అనుమానం కలిగితే లోకంలో ఉన్న అసలు మీడియా ప్రతినిధులకి లేదా పోలీస్ వారికి సమాచారం అందించి నకిలీలకు అడ్డుకట్ట చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన సంవత్సరం కేలండర్‌ను



# ఆవిష్కరించిన సండ్ర

*తల్లాడ, జనవరి 06, ప్రభాతవార్త*

బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర నాయకులు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం కేలండర్‌ను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం తల్లాడ రింగ్ సెంటర్ నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరెడ్డి, నాయకులు దిరిశాల దాసురావు, బద్దం కోటిరెడ్డి, కోడూరి వీరకృష్ణ, మోదుగు ఆశీర్వాదం, జీవీఆర్, పోతురాజు వెంకటయ్య, ఇనపనూరి వినయ్‌కుమార్, ఐలూరి శివారెడ్డి, పాపులు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్యకు నివాళులర్పించిన మారెళ్ళ లక్ష్మణరావు, జర్నలిస్టులు



*తల్లాడ, జనవరి 06, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ పంచాయితీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య దశదిన కర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్ తదితరులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ జర్నలిస్టులు ఎండి. బహదూర్, దాసరి శ్రీనివాసరావు, సురేందర్‌రెడ్డి, గొడ్ల బాబూరావు హాజరై నివాళులర్పించారు. విజయ్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో

# ఎస్ఎస్ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ పున: ప్రారంభం



*వైరా, జనవరి06,ప్రభాతవార్త:*

వైరాలో తల్లాడ రోడ్డులోని శ్రీసాయి లక్ష్మీ వేబ్రిడ్జి ప్రక్కన ఎస్ఎస్ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను సోమవారం ఉదయం పున: ప్రారంభించారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా ప్రతి ఫ్యామిలీ ప్యాక్ రూ.650ల కొనుగోలుపై మినీ బిరియాని ఉచితంగా ఇస్తున్నామని ఎస్ఎస్ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రొప్రైటర్ పెద్దిరెడ్డి హరిబాబు తెలిపారు. అదేవిధంగా క్యాటరింగ్ సదుపాయం డోర్ డెలివరీ సౌకర్యం ఆర్డర్ ఇచ్చిన వారికి పంపుతామని నిర్వాహకులు తెలిపారు. మా వ్యాపార అభివృద్ధికి సహకరించాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మాజీ శాసనసభ్యులు రాములునాయక్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, వార్త రిపోర్టర్ కొత్తా వెంకటేశ్వరరావు, ఊరుకొండ వెంకటేశ్వరరావు, చెరుకూరు శ్రీనివాసరావు, అబ్బూరి రమేష్, మరికంటి రాంగోపాల్, పిల్లలమర్రి శ్రీకాంత్, పోలా శ్రీనివాసరావు, కట్ల రంగారావు, కట్ల సంతోష్, దొడ్డా పుల్లయ్య, పొదిలి హరినాథ్, నూతి సత్యనారాయణ, పులి కృష్ణార్జున్‌రావు, డాక్టర్ దారెల్లి కోటయ్య, చింతనిప్పు మురళీధర్‌రావు, పోసూరి శ్యామ్, దాసరాజు కుటుంబరావు, పెనుగొండ ఉపేందర్‌రావు, కొల్లా రాంబాబు, పెద్దిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 13న రెండు జిల్లాల స్థాయి పాటల పోటీలు

*వైరా, జనవరి06,ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ సందర్భంగా రవళి కళానిలయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల స్థాయి సినిమా పాటలు పోటీలు దేశభక్తి అభ్యుదయ పోటీలు నిర్వహించనున్నట్లు రవళి కళానిలయం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గద్వాల రమేష్ తెలిపారు. 13వ తారీఖున సాయంత్రం 3గంటల నుండి రాత్రి 10గంటల వరకు పాటల పోటీలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పోటీలో పాల్గొన్నదలచిన వారు ఎంట్రీ ఫీజు రూ.200లుగా నిర్ణయించబడిందని, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10116లు, రెండో బహుమతిరూ.5116లు, మూడో బహుమతిగా రూ.3116లు, నాల్గో బహుమతి రూ.2116లు, కన్సొలేషన్ బహుమతులు కలవు. ఎంట్రీలు చిరునామా గద్వాల రమేష్, చరణ్‌తేజ మెడికల్ షాప్ కొత్త బస్టాండ్ రింగు రోడ్డు వైరా సెల్ నెంబర్ 9948643074 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



*తల్లాడ, జనవరి 06, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైనా దుర్మార్గమైన పాలన కొనసాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. సోమవారం తల్లాడలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోకి రావడం కోసం హామీలు గుప్పించి, ఏడాది పూర్తైనా వాటిని అమలుచేయకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నికల ముందు రైతులకు రూ. 2 లక్షల ఋణమాఫీ, ఎకరానికి రూ. 15 వేలు రైతు బంధు వేస్తామని ప్రకటించిన ప్రభుత్వం వాటిని అమలుచేయకపోగా స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి జరుగుతున్న నేపథ్యంలో ఓట్లు రావనే ఉద్దేశంతో ఎకరానికి రూ. 12 వేలు ఇస్తామని సీఎం ప్రకటించడం సిగ్గు చేటని విమర్శించారు. లక్ష కోట్లు అప్పులు చేసిన ప్రభుత్వం ఎవరి కోసం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనతో ప్రభుత్వానికి కనువిప్పు కావాలని తక్షణమే ప్రభుత్వం రైతు భరోసా, ఋణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఏజెన్సీ ప్రాంతాల్లో పిసా చట్టం పటిష్టంగా అమలు చేయాలి



*కారేపల్లి జనవరి 5 ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతంలో ఫిఫ్త్ షెడ్యూల్ భూభాగంలో పీసా చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ సింగరేణి మండల తుడుం దెబ్బ కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఆదివాసి నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇల్లు (గృహలక్ష్మి) కమిటీలను, ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో రద్దు చేయాలని, కోరారు. గ్రామాల్లో పిసా గ్రామ సభల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంపిక జరగాలని అన్నారు ఆదివాసి కుటుంబాల సంక్షేమం కోసం తీసుకొచ్చిన చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ లుముక్తిరాజు, కోడెం వెంకటేశ్వర్లు, పోదాం రామ్మూర్తి..ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పులసం భద్రం మోకాళ్ళ సతీష్ కుమార్ ముక్తి కోటేష్ తాటి పాపారావు ఈసాల వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు

# విధులకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



*కారేపల్లి,జనవరి 6 ప్రభాతవార్త*

పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ లను ప్రారంభించారు.మండల కేంద్రమైన మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు సమక్షంలో 28 మంది నూతన ఉపాధ్యాయులకు సేవాగ్రంథ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం మండల శాఖ ఆధ్వర్యంలో జరపగా విధి విధానాలపై ఎంఈఓ చర్చించారు. ఉపాధ్యాయుల విధిగా సమయపాలన పాటించాలి తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించితే ఆయా పాఠశాలలకు మంచి పేరు వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బాలిని వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్,మండల కార్యవర్గ సభ్యులు ఎల్.లక్ష్మణ్,ఎ.సతీష్,ఎ.శంకర్, టి.రమేష్,బి.రాజ్ కుమార్,శ్రీలత,బి.అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడుదాం

. వేంసూర్,జనవరి 6 ప్రభాతవార్త.

వేంసూర్ లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న భూ పోరాటంలో అనేకమంది పేదలు పాల్గొంటున్నారని అనేకమందికి ఇళ్ల స్థలాలు లేక ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని,అయినా గత ప్రభుత్వం పేదలను విస్మరించడంవలనే సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేయవలసి వచ్చిందని,పేదలు ఐక్యంగా ఉండి పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు ఐక్యంగా పోరాడాలని సిపిఐ తెలంగాణ మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ షేక్.రంజాన్ బి పిలుపునిచ్చారు.గుడిసె వాసుల పోరాటానికి మద్దతు తెలిపి,అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలు భూములు సాధించాలన్నా ఇళ్ల స్థలాలు



సాధించాలన్నా, పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం ఎర్రజెండాతోనే సాధ్యమని సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి భూములు సాధించుకున్న చరిత్ర ఉందని,ఇక్కడ కూడా పేదలు ఎర్రజెండా సిపిఐ నాయకత్వంలో ఇళ్ల కోసం పోరాటం చేయటం శుభసూచకమని,ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడాలని,పిలుపునిచ్చారు.అందుకు మహిళా సమాఖ్య అండగా ఉంటుందని,మీ పోరాటంలో భాగస్వామ్యం ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడుదాం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు యాగసిరి.వెంకటేశ్వరరావు,తుమ్మల.శీను,ఏఐటి యుసి మండల నాయకులు షేక్.లాల్ మహమ్మద్,సోషల్ మీడియా కన్వీనర్ అజయ్. ఏఐవైఎఫ్ నాయకులు హమీద్,గుడిసవాసులు రమేష్,సుబ్బారావు, బాలకృష్ణ,లక్ష్మి, చమలమ్మ,వెంకటేశ్వరావు,రాంబాబు,ప్రసాద్, రాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 9న చలో ఖమ్మం కలెక్టరేట్

సత్తుపల్లి జనవరి 6 ప్రభాతవార్త

కేంద్రంలోనరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దానికి వర్గాలకు భారత వ్యవసాయాన్ని అప్పజెప్పటానికి మూడు రైతు వ్యతిరేక చట్టాలని తీసుకువచ్చాడు వాటిని రైతాంగం తీవ్రంగా వ్యతిరేకించటం వలన వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించి దొడ్డి దారిన మరల కార్పొరేట్ కనుకూలంగా అచ్చట్టాలను ప్రవేశపెట్టడానికి కుట్ర పన్నుతున్నాడని దీని వ్యతిరేకంగా ఈనెల 9న ఖమ్మం కలెక్టరేట్కుతరలి రావాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే నేడు ఢిల్లీలో రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న ఒక రైతు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని 40 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న దీనికి నిరసనగా భారతదేశం వ్యాప్తంగా రైతాంగం తమ హక్కుల కోసం జరపాలని పిలుపునిస్తున్నాం అన్నారు.



కనీస మద్దతు ధరల కు చట్టబద్ధత కల్పించాలని సమగ్ర వ్యవసాయ ఖర్చులపై 50 అదనంగా కలిపి కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని స్వామినాథన్ సిఫార్సులు చేసి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆ సిఫార్సులను అమలు చేయకుండా రైతాంగాన్ని దగా చేస్తుందని తక్షణమే స్వామి అమలు చేయాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ ఒకేసారి ఇవ్వాలని 15000 రూపాయలు ఎకరానికి ఇచ్చే హామీని అమలు చేయాలని రెండు లక్షల పైబడిన మొత్తం రైతాంగానికి అప్పున రద్దు చేయాలని డిమాండ్ చేసినారు రైతు రుణమాఫీ సమగ్రంగా చేయాలని డిమాండ్ చేశారు. ఓన్లీ డిమాండ్స్ వర్క్ చేస్తున్నా వ్యవసాయ కూలీలు చిన్న సన్న కారు మధ్యతరహా రైతులకు అవసరమైనటువంటి వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం ఉచితంగా సర్పరాజేయాలని డిమాండ్ చేశారు 2006 అటవీ హక్కుల చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి పోడు రైతాంగానికి కట్టాలి ఇవ్వాలి తదితర డిమాండ్లతో ఈ నెల 9న కలెక్టరేట్ ముందు జరిగే రైతాంగ డిమాండ్స్ డే ని జయప్రదం చేయాలని రైతాంగానికి విజ్ఞప్తి చేసినారు ఈ సమావేశంలో ఈ సమావేశంలో ఐక్య రైతు సంఘం సత్తుపల్లి డివిజన కార్యదర్శి ఒగ్గు నాగిరెడ్డి సభ్యులు మాచినేని వెంకట నరసయ్య గంటా శ్రీనివాసరావు బలగాని శ్రీను విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# గెజిట్లో “కుమ్మర“ అనే పదాన్ని కొనసాగించండి

### బీసీ కమిషన్కు వినతిపత్రం ఇచ్చిన రాష్ట్ర సంఘ నేతలు

సత్తుపల్లి జనవరి 6 ప్రభాత వార్త

అనాదిగా ఎన్నో ఏళ్ల నుంచి వస్తున్న కుమ్మరి కులం అనే పేరును ప్రజాపతిగా గెజిట్లో నమోదు చేయటాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నేదునూరి కనకయ్య బీసీ చైర్మన్ కమిషన్కు సోమవారం అభ్యంతరం వ్యక్తం చేస్తూ వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న కుమ్మరులు అనాదిగా కుమ్మర అనే పదముతో పిలవబడుతున్నారని కుమ్మర పదం ప్రభలంగా ప్రాచుర్యం పొందిందని అందరి నోట సులువుగా పిలవబడే కాకుండా జనాదరణ పొందిందని కనకయ్య అన్నారు. ప్రభుత్వ గేజిట్టు కులం కాలంలో కుమ్మర బిసి బి సీరియల్ నెంబర్ 8 రెవెన్యూ శాఖలో పొందుపరిచారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.



కుమ్మరపేరుకు పర్యాయపదంగా శాలివాహన పేరు చేర్చడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో కుమ్మర సామాజిక వర్గం కుమ్మర కులం గా నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజాపతి అనే పేరు పర్యాయపదంగా చేర్చడం వల్ల నష్టాలు జరుగుతాయని ఈ ఈ సందర్భంగా కనకయ్య చెప్పారు. కుమ్మర అనే సామాజిక గుర్తింపుకు భంగం వాటిల్లుతుందని కుమ్మరి కుల సంస్కృతిక వైభవానికి ఆగాతం కలుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో వాడుకలో లేని ప్రజలకు పరిచయం లేని ప్రజాపతి అనే పేరును పర్యాయపదంగా కుమ్మరి అనే పేరుకు చేర్చడం వల్ల రాష్ట్ర కుమ్మర శ్రేయస్సుకు గొడ్డలిపెట్టుగా పరిణమిస్తుందని కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పేరుతో నిర్వహించినటువంటి సర్వేలో సైతం కుల జాబితాలో కుమ్మర అనే పదాన్ని చేర్చడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజాపతిగా గెజిట్లో చేర్చడం వల్ల కుమ్మర సామాజిక వర్గానికి తీరని నష్టం కలుగుతుందని మా అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకొని గతంలో ఉన్న పేరును కొనసాగించాలని నేదునూరి కనకయ్య చైర్మన్ బీసీ కమిషన్ను కోరుతున్నారు. “ప్రజాపతి“ అంటే ప్రజలను సృష్టించిన వాడని “ప్రజా పాలకుడు“ అనే అర్థం స్ఫురిస్తుంది అన్నారు. కుమ్మర వృత్తిని ప్రతిబింబించదు. ప్రజాపతి పేరును పర్యాయప దంగా చేర్చడం వల్ల కుమ్మర సామాజిక వర్గం సామాజిక ఆర్థిక ఖిసంక్షేమ ఖిరాజకీయ వికాసానికి దూరంగా నెట్టివేయబడతార ని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## మెడికల్ ఆఫీసర్ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏఆర్టీ సెంటర్లో కాంట్రాక్ట్ ప్రాదిపదికన ఒక మెడికల్ ఆఫీసర్ప ఓస్టు భర్తీ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అభ్యర్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి ఉండాలని, వారి ధృవపత్రాలతో జనవరి 07 నుంచి 12వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఏఆర్టీ సెంటర్ రూం నెంబర్ 38లో ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం నెలకు రూ.72వేలు నిర్ణయించడం జరిగిందని, వివరాలకు 9963130775ను సంప్రదించాలని పేర్కొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## లీక్ అవుతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని అధికారులు

వేంసూర్,జనవరి 6 ప్రభాతవార్త.



త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే,ఇంటింటికి మంచినీటి సరఫరా చేసేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తోంది.అయితే కొన్నిచోట్ల తరచూ పైపులైన్లు లీకై నీరంతా వృధాగా పోతుండడంపై అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి.వివరాల్లోకెళ్తే వేంసూర్ మండలంలోని వేంసూరు గ్రామంలో రేషన్ షాప్ కు వెళ్లే బజార్లో మిషన్ భగీరథ పైపులైను పగిలి వృధాగా మంచినీరు రహదారుల పాలవుతున్నాయి.భూమిలో వేసిన పైపు పగిలిపోవడంతో నీరు పైకి ఉబికి రహదారుల వెంట ప్రవహించి,రోడ్లు బురదమయంగా మారాయి.గత మూడు నెలలుగా ఈ యొక్క సమస్య తో ప్రజలు బాధపడుతున్నారు.ఇకనైనా దీనికి సంబంధించి గ్రామపంచాయతీ,మిషన్ భగీరథ పర్యవేక్షణ సిబ్బంది పట్టించుకోని పనులు చేపట్టాలని,స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ “వరంగల్ డిక్లరేషన్“ అమలు చేయాలి : బిఆర్ఎస్

సత్తుపల్లి జనవరి 6 ప్రభాతవార్త

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వరంగల్ సభలో ఇచ్చిన డిక్లరేషన్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పా డి ఏడాది కాలం పూర్తి అయిన అమలు చేయలేక పోయిందని టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనలు మేరకు సత్తుపల్లి లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం మున్సిపల్ చైర్మన్ కుసంపుడి మహేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించిన ఖివరంగల్ డిక్లరేషన్ఖి ను వెంటనే అమలు చేసి, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స త్తుపల్లి మున్సిపల్ చైర్మన్



కూసంపూడి మహేష్ డిమాండ్ చేశారు. మహేష్ మాట్లాడుతూ.. రైతులందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ ప్రక్రియ తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యానికి ప్రతి క్వింటాల్కు రూ.500 బోనస్ అమలు చేయాలన్నారు. రైతుభరోసా హామీ కింద ఎకరాకు రూ.15 వేలు ప్రతి రైతుకు, అలాగే కౌలు రైతులకు ఇచ్చిన హామీని సైతం తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా పునరుద్ధరణపై ఇచ్చిన హామీని అమలు చేయాలని మహేష్ డమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్ అమలు చేయని పక్షంలో భారీ సంఖ్యలో రైతులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చైర్మన్ మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే రఫీ ఆ పార్టీ నాయకులు మల్లూరు అంకం రాజు వల్లభనేని పవన్ షేక్ చాండ్ పాషా జి రఘు అనిల్ కుమార్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్: ఉన్నం

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ , ఆందోళన

నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:

రైతాంగాన్ని మోసం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, రైతాంగానికి మద్దతుగా నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు సోమవారం స్ధానిక పిఆర్ఎస్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో, ఆంధోళనలను నిర్వహించారు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వారు నినాధాలు చేసారు. ఈ సందర్బంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా క్రింద ఎకరానికి పెట్టుబడి సాయంగా రూ.15వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక వాగ్దానాలు చేసి, మాయమాటలతో ప్రజలను, రైతులను మభ్యపెట్టి గద్దెనెక్కాడని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని, లేకుంటే, ముఖ్యమంత్రి పదవికి రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన చెప్పారు. వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు. రైతుబంధు పూర్తిగా ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆయన ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని ఆయన చెప్పారు. ఈ ఆంధోళనా కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి

సైదారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, యాతాకుల భాస్కర్, గొలుసు రవి, యండి వాజిద్, కమదన ప్రవీణ్, కొండా కనకప్రసాదు, పయిడిమర్రి అజయ్, నంబూరి సత్యనారాయణ, శీలం వెంకటలక్ష్మీ, సాయిని సత్యనారాయణ, లింగం యలమంద, కుండా శ్రీనివాసరావు, బట్టపోతుల ప్రకాశం, వెంకటనారాయణ, మారగాని పద్మారావు, కుక్కల సామేలు, ఖమ్మం కాంతారావు, మాదాసు ఆదాం, కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం



నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన సిపిఎం నాయకుడు స్వర్గీయ నూతక్కి గంగాధర్‌రావు నేటి తరానికి ఆదర్శమని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ వెల్లడించారు. నూతక్కి గంగాధర్‌రావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలని ఆయన చెప్పారు. నూతక్కి గంధర్‌రావు పేరిట ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి వివిద సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన చెప్పారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ నూతక్కి గంగాధర్‌రావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతక్కి గంగాధర్‌రావు చిత్రపటం వద్ద పలువురు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని కోదాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్బంగా జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ ఉచిత కంప్యూటర్ శిక్షణను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, ఐలమ్మ ట్రస్ట్ అధ్యక్షరాలు బుగ్గవీటి సరళ, బివికే ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు, టిపిఎస్‌కే జిల్లా బాధ్యులు జాన్సీ, హైదరాబాద్ ఎస్వికే ఐటి ఉద్యోగి, సాంకేతిక నిపుణులు రంజిత్‌రాజు, రూరల్ డెవలప్‌మెంట్ జిల్లా బాధ్యులు, ఐటి నిపుణులు నామా కార్తీక్, వృద్దుల సేవా సంఘం జిల్లా బాధ్యులు రాయల వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నర్సింహరావు, చెరువు నర్సింహరావు, పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ఎస్‌కే.జమాల్, దండా సూర్యనారాయణ, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, నూతక్కి భార్గవ, మందడపు శ్రీనివాసరావు, మండల సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీ కృష్ణ, మారుతి కొండలరావు, కుట్టు శిక్షణ కేంద్రం ఇన్స్‌ట్రక్టర్ గుగులోత్ స్వరూపరాణి, బిటిడి జేఏసి చైర్మన్ పివి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైసయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:

అమరజీవి కొలికపొంగు మైసయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు సిపిఎం నాయకుడు స ్వర్గీయ కొలికపొంగు మైసయ్య 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మృతుడు కొలికపొంగు మైసయ్య స్మారక స్థూపం వద్ద సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, స్ధానిక పట్టణ సిపిఎంశాఖ కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, సిపిఎం నాయకులు దండా సూర్యనారాయణ, చారీ, మంకెనపల్లి నర్సింహరావు, కొలికపొంగు వెంకన్న, కొలికపొంగు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులకు ఘనంగా సన్మానం



నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:

ఇటీవల వ్యవసాయశాఖ నుంచి వివిద ప్రాంతాలకు బదిలీ అయి వెళ్ళిన పలువురు వ్యవసాయశాఖకు చెందిన అధికారులకు ఆదివారం నేలకొండపల్లి రైతు వేదిక నందు స్ధానిక మండల ఎరువులు, పురుగు మందుల దుకాణం యాజమానులు ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండలానికి చెందిన బదిలీ పై వెళ్ళిన అధికారులు ఎస్వికే నారాయణరావు, దేశబోయిన అరుణకుమారిలకు పూలబొకేలను అందచేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేడిఏ కార్యాలయం వ్యవసాయ సంచాలకులు ఎస్.వాసవిరాణి, కూసుమంచి వ్యవసాయ సంచాలకులు బి.సరిత, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం.రాధా, మండలంలోని ఏఇవోలు, స్ధానిక ఎరువులు, పురుగుల మందుల దుకాణం యజమానులు గెల్లా వెంకటేశ్వరరావు, గరిణే వెంకటేశ్వర్లు, చౌళం ప్రవీణ్‌కుమార్, గెల్లా రామ్మోహన్‌రావు, గొట్టిపాటి వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కూసుమంచి, జనవరి 6 (ప్రభాతవార్త) :

తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారస్‌మేరకు కూసుమంచి మండలంలోని జీల్లచెరువు గ్రామానికి చెందిన బీ వెంకన్నకు మంజూరైన చెక్కు అందజేశారు. సోమవారం మంత్రి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ చెక్కును గ్రామనాయకులు పెండ్ర అంజయ్య, కొండ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్కా ఉపేందర్‌ల సమక్షంలో బాధితుడు బీ వెంకన్నకు రూ.20వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని అన్నారు. ఆపదలో ఆసరాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పత్రికారంగంలో 'వార్త' కు ప్రత్యేకస్థానం..

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో అధికారులు





కూసుమంచి, జనవరి 6 (ప్రభాతవార్త) :

పత్రికారంగంలో వార్త దినపత్రిక స్థానం ఎన్నటికీ పదిలమేనని, అది ప్రత్యేకమైన స్ధానం సంపాదించిందని కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలలో ప్రజావాణికి హాజరైన మండల అధికారుల సమక్షంలో 'వార్త' దినపత్రిక నూతనసంవత్సర క్యాలెండర్‌ను వారు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్త పత్రిక ప్రింట్ మీడియా రంగంలో తన స్థానం పదిలపరుచుకుందని అన్నారు. విభిన్నమైన కథనాలు, సమస్య పరిష్కారమే ధ్యేయంగా అందిస్తున్న వాస్తవాలే అందుకు నిదర్శనమని కొనియాడారు. సమాజంలో నాల్గవ స్తంభం అయిన మీడియా రంగాన్ని ఎంచుకున్న వార్త రిపోర్టర్ వెంకట్‌ను ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో వార్త పత్రిక కూసుమంచి మండలంలో ఇంకా ఎన్నో సమస్యల పరిష్కారవేదిక కావాలని ఈ సందర్భంగా తహసీల్దార్,ఎంపీడీవో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామచందర్‌రావు, పశువైద్యుడు డాక్టర్ నీలకాంత్, ఇరిగేషన్ ఏఈ కోటేశ్వరరావు, ఎస్టీ హాస్టల్ వార్డెన్ తిరుపతిరావు, హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి కిరణ్‌కుమార్, ఐకేపీ నుంచి రాంబాయి, ఇంకా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, కొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హౌస్‌ను పరిశీలించిన నాయకులు

కూసుమంచి, జనవరి 6 (ప్రభాతవార్త) :



పేదల కల నిజం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నమూనా ఇంటిని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో నిర్మిస్తున్న ఇంటిని మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకుడు ఎండీ హఫీజుద్దీన్, మండల నాయకులు కంచర్ల జీవన్‌రెడ్డి,పెండ్ర అంజయ్యతదితరులు మోడల్ ఇంటిని పరిశీలించారు. భీమిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే కూసుమంచి మండలం రోల్ మోడల్‌కానుందని, సంక్రాంతి కంటే ముందే ఇంటి నిర్మాణం పూర్తికానుండడంపట్ల ఆయన గుత్తేదారు కంచర్ల జీవన్‌రెడ్డిని అభినందించారు. ఇంటి నిర్మాణం పటిష్టంగా, పకడ్బందీగా ఉందని ఆనందం వ్యక్తంచేశారు. జనవరి 10నాటికి నిర్మాణం పూర్తి కావాలని నిర్మాణ కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోటు లెనిన్, కొండా శ్రీనివాసరావు, బానోతు బాసునాయక్, మంచా నాయక్, నాగయ్య, శేఖర్‌రెడ్డి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి గేయరచనలో రిజ్వానాకు ప్రధమ బహుమతి

నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:



జిల్లా స్ధాయి యువజన ఉత్సవాల పోటీలను పురస్కరించుకుని దేశభక్తి గేయరచన పోటీలలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్ధిని రిజ్వానా ప్రధమ బహుమతి సాధించారు. ఖమ్మం నగరం నందు ఎన్ఎస్ఎస్ యువజన ఉత్సవాలలో స్ధానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ ప్రధమ సంవత్సరం చదువుతున్న విద్యార్ధిని రిజ్వానా తన ప్రతిభను చూపారు. విద్యార్ధిని రిజ్వానాకు బహుమతిని అందచేసారు. సోమవారం విద్యార్ధిని రిజ్వానాను నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ పరంజ్యోతి అభినందించారు. విద్యార్దులు చదువుతో పాటు దేవభక్తిని కూడా పెంచుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌ఎన్.శ్రీనివాసరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా

**ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి**

**జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి**

**బీసి గురుకులాలలో కామన్ డైట్ అమలు పక్కాగా పర్యవేక్షించాలి**

**3 జిల్లాల ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్**



ఖమ్మం, జనవరి06, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పారదర్శకంగా ఓటరు జాబితా ఉండాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి అన్నారు.సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా అధికారులతో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొని ఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఓటర్ల తుది జాబితా వివరాలు, జనాభా ఓటర్ల నిష్పత్తి, మహిళలు, పురుషుల ఓటర్ల నిష్పత్తి, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురణ తర్వాత వచ్చిన దరఖాస్తులు, వాటి స్థితిగతులు, ఓటర్ కార్డుల డెలివరీ వంటి పలు అంశాలను అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ, ఓటర్ల తుది జాబితాను విజయవంతంగా ప్రచురించినందుకు అధికారులు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ సమయంలో మాత్రమే కాకుండా ఇతర సమయాల్లో కూడా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించుకోవాలని అన్నారు. గతంలో చనిపోయిన పేర్లు తొలగించకుండా ఉన్నాయని, వాటిని ఈ ఓటర్ జాబితా సవరణ ద్వారా తొలగించారా లేదా వివరాలు ఆరా తీశారు. ఓటరు తుది జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ హార్డ్ కాపీ అందజేయాలని అధికారులకు సూచించారు. బీసి సంక్షేమ శాఖ పరిధిలో నడిచే గురుకులాలలో పిల్లలకు అందిస్తున్న కామన్ డైట్ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం పిల్లలకు కూరగాయలు, నాన్ వెజ్ భోజనం అందేలా చూడాలని, బీసీ సంక్షేమ హాస్టల్స్ ను ర్యాండంగా చెక్ చేయాలని అన్నారు. రోజు వారి కూరగాయలు రిపీట్ కాకుండా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ భోజన నాణ్యతను పరిశీలించాలని బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ కూడా అయిన బాల మాయాదేవి తెలిపారు.అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 695 ఉందని అన్నారు. నూతన ఓటర్ లకు ఓటరు కార్డులు ముద్రణకు పంపామని, జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి చేశామని అన్నారు. ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో పారదర్శకంగా నిర్వహించామని, ప్రతి దశలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేసామని అన్నారు.ఖమ్మం జిల్లాలో చనిపోయిన ఓటర్ల తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ ద్వారా డెత్ సర్టిఫికెట్ సమాచారం తీసుకుని సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నిబంధనలను పాటిస్తూ చనిపోయిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 30 వేల 572 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని, మహిళలు పురుషుల నిష్పత్తి 1076 గా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత ఖమ్మం జిల్లాలో మొత్తం 8582 నూతన ఓటర్లను జాబితాలో నమోదు చేశామని, అదే సమయంలో చనిపోయిన 1641, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన 3472, రిపీటెడ్ వచ్చిన 127 పేర్లను తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 225 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై వచ్చిన 21 వేల 549 దరఖాస్తులలో ఇప్పటివరకు 18 వేల 411 దరఖాస్తులను ఆమోదించామని, 3112 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో తుది ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ అందించామని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పి.ఓ. ఐ.టి.డి.ఏ. భద్రాచలం బి. రాహుల్, మూడు జిల్లాల ఈ.ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, జనవరి 6, ప్రభాతవార్త

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్సా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు జనవరి 10 లోపు మైనారిటీలు దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ**

ఖమ్మం, జనవరి 6, ప్రభాత వార్త

జనవరి 10 లోపు మైనారిటీలు బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ పోటీ పరీక్షలైన గ్రూప్ 1 ప్రిలిమ్స్, గ్రూప్2, గ్రూప్ 3 , గ్రూప్ 4 పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమీషన్, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో 4 నెలల పాటు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ, కుల ధృవీకరణ, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) జతచేసి జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో జనవరి 10వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లాలో రెండు కోట్ల విలువైన గంజాయి డ్రగ్స్ ధ్వంసం

**831 కేజీల గంజాయి 11 గ్రాముల ఎండిఎంఏ కాల్చివేత**

**ఎన్ఫోర్స్‌డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి అభినందనలు**

క్రైమ్ ఖమ్మం జనవరి 6 ప్రభాతవార్త



రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి బి కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ప్రభుత్వ ఆమోదిత నిషేధిత గంజాయి డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు. జిల్లా వ్యాప్తంగా గత కొంతకాలంగా పట్టుబడి నిలవ ఉన్న సుమారు రెండు కోట్ల గంజాయిని కాల్చి బూడిద చేశారు. 831 కేజీల గాంధీతో పాటు 11 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను కూడా దహనం చేశారు. ఖమ్మం మధీర నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 91 కేసుల్లో వాటిని ఇప్పటివరకు నిల్వచేసి భద్రపరిచారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పురస్కరించుకొని గోపాలపేట సమీపంలోని ఏ డబ్ల్యూ ఎం ఏ కనసట్టింగ్ లిమిటెడ్ లో అట్టి గంజాయి డ్రగ్స్ ను కాల్చడం జరిగింది. ఖమ్మం డిప్యూటీ అధికారి డిప్యూటీ కమిషనర్ జి జనార్దన్ రెడ్డి డ్రగ్స్ ను కాల్చివేసిన అధికారుల్లో అసిస్టెంట్ కమిషనర్లు జి గణేష్ డి సి ఈ ఓ నాగేందర్ రెడ్డి వివిధ స్టేషన్లో హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారుల సిబ్బందిని రాష్ట్ర డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి అభినందించారు.

## కష్టపడిచదివి మంచి ఫలితాలు సాధించాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :



పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలతో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సింగరేణీ జీఎం(ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, పరీక్షలకు ఉన్న 75రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు ఇంటివద్ద మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు విద్యార్థులకు మంచి గైడెన్స్ ఇచ్చి వందశాతం ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం సావిత్రీబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణికి అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్), సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రమేష్, ఉపాధ్యాయబృందం కళ్యాణి, వేణు, లలిత, మమత, రాజసింహ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవ్యాప్త సమాచారాన్ని ప్రజలకు అందించడంలో వార్త దినపత్రిక ముందంజ...

### ఎంపీడీవో జి.రవీందర్, డిప్యూటీ తహాశీల్దార్ రఫీ



**కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:**

విశ్వవ్యాప్త సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందించడంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక ముందు వరుసలో నిలిచి ఉందని ఎంపీడీవో జి.రవీందర్, డిప్యూటీ తహాశీల్దార్ ఎస్‌డి రఫీ, మండల విద్యాశాఖాధికారి జి.వెంకట్, మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి, ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, పిఆర్ ఏఈ ఎన్.అశోక్, ఐబీ ఏఈ బి.విజయకుమార్ అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆధునిక పద్ధతిలో హంగులు రంగులతో వార్త తెలుగు జాతీయ దినపత్రిక రూపొందించిన క్యాలెండర్‌ను కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో లాంఛనంగా సోమవారం ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయుటకు వార్త దినపత్రిక విశేష కృషి చేస్తుందన్నారు.ప్రజలను సైతం అన్ని రంగాల్లో చైతన్య పరచడంలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల వార్త జర్నలిస్ట్ చిలుముల రమేష్, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్సిపెక్టర్‌లు బి.విజయ, సక్రు నాయక్, మిషన్ భగీరథ వర్క్ ఇన్సిపెక్టర్ కే.అంజంరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ, రెవిన్యూ కార్యాలయం సిబ్బంది కన్నమాల శ్రీను, మదన్‌లాల్,మోసం రవి, సెర్ప్ సీసీ పెరుగు మల్లయ్య, ఏఈవో బి.శ్రీకన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి ఎకరాకు రూ.15వేలు రైతు భరోసాగా ఇవ్వాలి...



**కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:**

ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా కింద ఇవ్వాలని బిఆర్ఎస్

మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్, అజ్మీర రాజునాయక్‌లు డిమాండ్ చేశారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రమైన కామేపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన మెమోరాండంను డిప్యూటీ తహాశీల్దార్ ఎస్‌డి రఫీకి అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు.రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి రూ.12వేలకు కుదించటం తగదన్నారు.ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను విడనాడి రైతాంగానికి ఎన్నికల ముందు అనంతరం చేసిన వాగ్దానాలు అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు జల్లి రాములు, ఆదూరి ప్రసాద్, ముత్యం రామకృష్ణ, బియ్యాని వినయ్, రాములు నాయక్, ఎన్.సూర్య, జే.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలుచేయాలి



**కల్లూరు, జనవరి 06, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా రూ. 15 వేలు, రైతు ఋణమాఫి రూ. 2 లక్షలు పూర్తి స్థాయిలో అమలుచేయాలంటూ రైతులు, బీఆర్ఎస్ నాయకులు ప్లే కార్డులు చేతబూని కల్లూరు పట్టణం, సెంటర్‌లో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందో ఆయా హామీలను పూర్తి స్థాయిలో అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వారు చేసే పథకాలు అమలు కంటి తుడుపు చర్యలే తప్ప, రైతులకు కానీ, సామాన్య ప్రజలకు గాని పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇచ్చిన హామీలన్నీ తక్షణం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, మాజీ ఎంపిపి బీరవల్లి రఘు. రై.స.స మండల మాజీ కన్వీనర్, సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, మచ్చా హనుమంతరావు, కొరకొప్పు ప్రసాద్‌తో పాటు ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెనూను కచ్చితంగా అమలుచేయాలి

### సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ వర్షిని



**ఎర్రుపాలెం, జనవరి 6, ప్రభాతవార్త:**

మెనూను కచ్చితంగా అమలుపర్చాలని, విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ అలుగు వర్షిని ఆదేశించారు. సోమవారం ఎర్రుపాలెంలోని గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని పరిసరాలను కలియతిరిగి పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు మంచి మెనూ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీవారం నిర్వహిస్తున్నామని తెలిపారు. వాడి వేసిన వేస్ట్‌ని కంపోస్టుగా మార్చుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 268గురుకుల విద్యాలయాలకు జీరో వేస్ట్‌పై పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రథమబహుమతి వచ్చిన గురుకుల పాఠశాలకు రూ.ఐదులక్షల బహుమతి, ద్వితీయ బహుమతి రూ.మూడులక్షలు, తృతీయ బహుమతి రూ.రెండులక్షలు ఇస్తామన్నారు. నేను నా ఇల్లు ఎలా శుభ్రపర్చుకోవాలనే విషయాన్ని విద్యార్థులకు తెలిసేవిధంగా కాలేజీలను శుభ్రపరిచే విధానాన్ని తెలుపుతామన్నారు. భోజన మేనేజ్‌మెంట్లను విద్యార్థులు పరిశీలిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయాల జోనల్ అధికారి కొప్పుల స్వరూపరాణి, పాఠశాల ప్రిన్సిపాల్ చావా జోన్యతి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాపర్ వైరు దొంగలు అరెస్టు...



**కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం టూ టౌన్, వన్ టౌన్, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపరెడ్డి పల్లి, టేకులపల్లి మండలాల్లోని పంట పొలాల్లో ఉన్న రైతులకు సంబంధించిన ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులో ఉన్న రాగి వైరు దొంగిలిస్తున్న దొంగలు ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ రమేష్‌కుమార్ వివరాలను వెల్లడించారు. రామవరం ఏరియా సీఆర్పీ క్యాంపు చెందిన దీపక్ పాసి అలియాస్ బంటి, భూక్య హుస్సేన్ (వెంగళరావు కాలనీ చెందిన వ్యక్తి), బోధనపు సులేమాన్ అలియాస్ శివ (4 ఇంక్లైన్), గట్టు కిరణ్ కుమార్ (రామవరం 7 నెంబర్ బజార్) వీరు 4 గురు మరి కొంతమందితో కలిసి రాత్రి సమయంలో ఆటోలో సంచరిస్తూ గ్రామ చివరలో ఉన్న పంట పొలాల్లో ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫర్లను పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ని దొంగలించి వచ్చిన డబ్బులతో జలసాలు చేయడం అలవాటు పడి పలు నేరాలు చేయడం జరిగింది. అదే క్రమంలో వీరు రాంపురం గ్రామ శివారులోని ఒక ట్రాన్స్ఫర్ ని పగలగొట్టి దొంగలించే క్రమంలో ఇందులో ఒక వ్యక్తి 2 ఇంక్లైన్‌కు చెందిన తమ్మ నిరంజన్ ఎలక్ట్రిక్ షాక్ వచ్చి చనిపోవడం జరిగింది, అట్టి వ్యక్తిని వీరు తీసుకెళ్లి గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించి అక్కడి నుంచి పారిపోవడం జరిగింది. వీరి గురించి టూటౌన్ పోలీసులు ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి వెతుకుతూ సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు ఉదయము 9:30 సమయంలో పెనగడప గ్రామ శివారులోని చంద్రుకుంటా క్రాస్ వద్ద నలుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి రెండు ఆటోలు, 15 కేజీల రాగి వైరును స్వాధీన పరుచుకుని వీరిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరుచడం జరిగింది. మిగతా వారిని కూడా త్వరలోనే పట్టుకొని కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుందని అన్నారు.

## మడుపల్లి హైస్కూల్‌లో శాశ్విత కళావేదిక నిర్మాణానికి శంకుస్థాపన



**మధిరరూరల్, జనవరి 6, ప్రభాతవార్త:**

మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల కార్యక్రమాల నిమిత్తం రూ.ఐదులక్షల వ్యయంతో శాశ్విత కళావేదికను సీవీఆర్ చిట్స్ అధినేత చెరుకూరి వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. తన తల్లిదండ్రులైన చెరుకూరి నర్సయ్య, సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఈ నిర్మాణాన్ని చేపట్టారు. సోమవారం కళావేదిక నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శీలం వెంకటరెడ్డి, సత్యనారాయణ, ముివ్వా రామకృష్ణ, నీలం వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం తోట నర్సింహారావు, ఉపాధ్యాయులు బి.జ్ఞానేశ్వరాచారి, బి.కోటేశ్వరరావు కె.ఆదాం, పి.కిషోర్, ఏ.కృష్ణమూర్తి, టి.జ్యోతిర్మయి, ఎస్.శ్రీదేవి, ఎస్.సంధ్యాలక్ష్మీ, బి.శర్మ, ఎం.సాములు, ఎం.మాధవరావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కి పంబి రాజీనామా

**ఎర్రుపాలెం, జనవరి 6, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్‌రావు ఒంటెద్దు పోకడలతో విసుగుచెంది మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు సోమవారం ఆపార్టీకి రాజీనామా చేశారు. సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని సర్వనాశనం చేసే దిశలో పయనిస్తున్నారని కార్యకర్తలకు అందుబాటులో ఉండటం లేదని, మండల పార్టీ నాయకత్వాన్ని పట్టించుకోవడం లేదని, రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## ఖమ్మంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ ఆఫీస్ ముట్టడి విజయవంతం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు సంఘాల జేఏసీ పలు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లో బిజెపి పార్టీ ఆఫీసు ను ముట్టడించడం జరిగింది. సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాల మహానాడు నేతలు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ తో పాటు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మాల మహానాడు నాయకులు సప్పిడి ప్రభాకర్, రెంటాల ఉపేందర్, పాల్గొన్నారు. వీరి తో పాటు ఖమ్మం టౌన్ మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రూ.15వేలు చెల్లించాలి -బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతు భరోసా రూ.15వేలు రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో సోమవారం రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆ పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని, ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా, మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, కాలవ పూర్ణయ్య, బొల్లి వెంకట్‌రావు, మడకం రామారావు, సరియం సీతారామ్, భూక్య చందు, కణితి లక్ష్మణ్, వాగే వెంకటేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, లంక శివ, జిలకర్ర గంగరాజు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు తనిఖీ బృందం ఆకస్మిక సందర్శన

### పలు రికార్డుల పరిశీలన కళాశాల పనితీరుపై సంతృప్తి

*బూర్గంపహాడ్ ,జనవరి 6,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు తనిఖీ సభ్యులు యాదగిరి డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్ వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో పలు రికార్డులను పరిశీలించారు .విద్యార్థుల హాజరు ప్రగతి నివేదికలు పరిశీలించి ప్రిన్సిపాల్ చీన్యా ని అధ్యాపక సిబ్బందిని అభినందించారు. తరగతి గదులలో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. అధ్యాపకులు బోధించే విధానం అర్థమవుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి ప్రగతి నివేదిక పరిశీలించారు. అధ్యాపకులతో సమావేశం నిర్వహించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సబ్జెక్టు చెప్పే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సిలబస్ నిర్నిత కాలంలో పూర్తి చేశారా లేదా అడిగి తెలుసుకున్నారు .కళాశాల నడిచే విధానాన్ని సమీక్షించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. సీనియర్ ఆధ్యాపకులు నాగేశ్వరరావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ అధ్యాపకులు జి శ్రీనివాస్, ఎన్. సత్యంద్ర కుమార్,కొండా ముకుందం, పివిఎస్ ఎన్ మూర్తి,నరేష్, సాహితీ,జరీనాభాను శివ, లక్ష్మీదీపిక, దివ్య, రమేష్, పద్మావతి విద్యార్థులు పాల్గొన్నారు.

## మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు



*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ప్రభాకర్ సీడ్స్ ప్రతినిధి కిరీటి ద్వారకా అన్నారు.కామేపల్లి మండలం పండితాపు రం గ్రామానికి చెందిన జలగం ముత్తయ్య అనే రైతు ప్రభాకర్ సీడ్స్ శివంగి 225, భానుమతి 279 రకం విత్తనాలు సాగు చేసిన మిరపతోటలో సోమవారం రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభాకర్ సీడ్స్ సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు పొందుతారని తెలిపారు.అంతే కాక ఈ రకం విత్తనాలు అన్ని రకాల తెగుళ్ళను, వాతావరణం పరిస్థితులను తట్టుకోగలుగుతాయని, దీంతో రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు.మార్కెట్‌లో ప్రభాకర్ సీడ్స్ పంటకు అధిక ధర పలుకుతుందని తెలిపారు.ఇతర రకాల విత్తనాల సాగు చేసిన రైతులు కంటే ప్రభాకర్‌రెడ్డి సీడ్స్ సాగు చేసిన రైతులు అత్యధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు.అనంతరం రైతు ముత్తయ్యను ఘనంగా సన్మానించి బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ఆలస్యం ప్రసాద్, ఎస్ఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గర్బిణీస్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి...

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

గర్భిణీ స్త్రీలు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఖమ్మం డిప్యూటీ హెచ్‌వో డాక్టర్ బి.సైదులు కోరారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల నమోదును పరిశీలించారు.అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు.గర్బిణీ స్త్రీలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.సమతుల్య ఆహారం సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. గర్బిణీలు క్రమం తప్పకుండా టీకాలు, ఐరన్ మాత్రలు తీసుకోవాలని కోరారు.ఆకుకూరలు, పండ్లు తీసుకోవడం ఆరోగ్యదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, సీహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఈవో వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ే వీర్యకు నివాళులర్పించిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ హట్కర్ కిషన్ తండ్రి హట్కర్ వీర్య పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, లింగాల మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, కామేపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబులు నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు.వీర్య మృతి తీరనిలోటని పేర్కొన్నారు.అనంతరం వీర్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్, ఆలోతు లక్కు, ఆలోత్ శివ,లావుడియా వినోద్ తదితరులు పాల్గొని పార్థివ దేహానికి నివాళ్లులర్పించారు.

## మొక్కజోన్న సాగులో అధిక దిగుబడులపై వీడియో కాన్ఫరెన్స్

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

యాసంగిలో మొక్కజొన్న సాగులో అధిక దిగుబడులకు అనువైన సలహాలపై కామేపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి సోమవారం తెలిపారు.శాస్త్రవేత్తలు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అనంతరం వీడియోల ప్రదర్శన కూడా ఉంటుందన్నారు.రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకొని శాస్త్రవేత్తలు పలు సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు.మొక్కజొన్న సాగు రైతులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని కోరారు.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏవో బి.తాదాదేవి కోరారు.

## బీసీ డిక్లరేషన్‌ను ప్రభుత్వ వెంటనే అమలు చేయాలి... ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్‌నారాయణ డిమాండ్

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*



ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి వచ్చాక దానిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్‌నారాయణ సోమవారం ఆరోపించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని, స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23శాతం నుండి 42శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రభుత్వ సివిల్ కన్‌స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100రోజుల్లోనే 2వ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రూ.2లక్షలు లబ్దిదారుని ఎకౌంట్‌లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారని విమర్శించారు. బీసీ సెల్ ప్లాన్‌కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సేషన్‌లోనే చట్టబద్దమైన హోదాతో జ్యోతిరావుపూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి రూ.20వేల కోట్లు చొప్పున 5ఏళ్ళలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8నెలలు గడుస్తున్నా నిధులు విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని, బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు, ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా రూ.10లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని విమర్శించారు.బీసీ కుటుంబాలు యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్‌మెంట్ 6నెలలుగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమయం గడుస్తున్నప్పటికి రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బీడ్లు ఆహ్వానించి రూ.100కోట్లు వరకు అవినీతికి తెర లేపినట్లుగా అర్దమవుతుందని ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక, వడ్డెర సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గానీ, కనీసం క్యాబినెట్‌లో నిర్ణయాలు గానీ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపడుతామని వెంకటనారాయణ హెచ్చరించారు.

## విద్యార్థులు ధైర్యం కోల్పోవద్దు...

*కామేపల్లి,జనవరి 6 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం హెల్ప్ ప్రోగ్రామ్ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆదేశానుసారంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మనోధైర్యం విషయాలపై అవగాహన పాఠాలను జిల్లా కో ఆర్డినేటర్ కమలాకర్ బోధించారు.విద్యార్థి దశలో విద్యార్థులు ఏ పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని, దాని కొరకై నిరంతర సాధన చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని సృజనాత్మకత, పట్టుదల, మనోధైర్యం కలిగి ఉన్నట్లయితే లక్ష్యాలను తేలికగా చేరుకుంటారని, ప్రతి విద్యార్థి యోగా వంటి కార్యక్రమాల ద్వారా ఒత్తిడి, ఆందోళనల నుండి బయటికి వచ్చి విద్యలో రాణించవచ్చని ఆయన తెలిపారు.అంతేగాక గంటన్నర పాటు కొనసాగిన కార్యక్రమంలో పావుగంట సేపు భూమాత నుండి శక్తిని పొందుతూ ధ్యానం చేయడం ఎలా అనే విషయాన్ని ప్రాయోగికంగా విద్యార్థులకు నేర్పించారు.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ బీజే విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో కె.వినోద్‌బాబు, అధ్యాపకులు ఎం.సతీష్, జి.నరేష్‌కుమార్, కె.రేవతిలక్ష్మి, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, డా॥ ఎస్‌కె అక్బర్‌పాషా, ఎస్‌కె గౌసియాబేగం, లైబ్రేరియన్ బి.కృష్ణమూర్తి, ఆఫీస్ సిబ్బంది ,యూడీసీ మీర్జా పాషా, పి.వెంకటరత్నం, వై.శివ తదితరులు పాల్గొన్నారు.